జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 50 విశాఖపట్నం నవంబర్ 03 మంగళవారం 2020 8 పేజీలు వెల : 5.00

## ఉన్నత విద్యపై ముఖ్యమంత్రి సమీక్ష



అమరావతి (ప్రజాపాలన) : క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నత విద్యపై సమీక్ష నిర్వహించారు. ఉన్నత విద్య పరంగా ఇప్పటి వరకూ చేపట్టిన సంస్కరణలు, వాటి ప్రగతిని సీఎంకు వివరించిన అధికారులు. ఈ విద్యా సంవత్సరంలో క్లాసులు ప్రారంభం, తీసుకుంటున్న చర్యలను సీఎంకు తెలిపిన అధికారులు. కోవిడ్ కాలంలో ఎనీటైం ఎనీవేర్ లెర్నింగ్ పద్ధతిలో క్లాసులు నిర్వహించామని తెలిపిన అధికారులు. 5 లక్షల ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించామని చెప్పిన అధికారులు. దీన్ని ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసి మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఆలోచనలు చేయాలన్న సీఎం వైయస్.జగన్.

### ఒత్తిళ్లు వద్దు:

కోవిడ్ కారణంగా వృథా అయిన కాలాన్ని కవర్ చేసే ఉద్దేశంతో విద్యార్థులపై ఒత్తిడి తీసుకు రావొద్దన్న సీఎం. విద్య అన్నది వికాసానికి దారి తీయాలే తప్ప ఒత్తిడితో సతమతం అయ్యే పరిస్థితి వద్దన్న సీఎం. చదువులు ఆనందంగా సాగాలి కాని, ఒత్తిళ్ల మధ్య ఉండకూడదన్న సీఎం కేంద్ర ప్రభుత్వం, యూజీసీ మార్గదర్శకాలను కూడా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలన్న సీఎం. ఈ విద్యా సంవత్సరంలో వసతి దీవెన, విద్యాదీవెన పథకాల అమలుకు ప్రణాళిక వేసుకోవాలి అన్నారు.

### యూనివర్సిటీలు - ప్రమాణాలు:

ప్రైవేటు యూనివర్సిటీల్లో ప్రమాణాలపై సమావేశంలో చర్చ లైసెన్సింగ్ విధానం, రెగ్యులేషన్ పటిష్టంగా ఉండడంపై సమావేశంలో చర్చ. మెరుగైన మౌలిక సదుపాయాలు, బోధన ఉంటుందనే ఉద్దేశంతోనే ఎవరైనా ప్రైవేటుసంస్థలకు వెళ్తున్నారు అన్న ముఖ్యమంత్రి. అలాంటి సందర్భాల్లో ఆయా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు, మెరుగైన ప్రమాణాలు ఉన్నాయా? లేవా? అన్నది పరిశీలన చేయాలి. ప్రైవేటు కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలు, ఉండాల్సిన సిబ్బంది లేకపోతే గట్టి చర్యలు తీసుకోవాలి. 50 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద, మిగిలిన 50 శాతం సీట్లు కాలేజీ కోటా కింద ఉండాలని సమావేశంలో నిర్ణయం. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారం కన్వీనర్ కోటాలో పేద పిల్లలకు సీట్లు వస్తాయని, వారికి ప్రభుత్వమే ఫీజు రియింబర్స్‌మెంట్ కింద ఫీజులు చెల్లిస్తుందన్న సీఎం. ఈ ప్రైవేటు యూనివర్శిటీలకు నిర్వహిస్తున్న కోర్సుల ప్రకారం ఎన్‌బీఏ, ఎన్ఏసీ న్యాక్ గుర్తింపు కూడా ఉండాలని సమావేశంలో నిర్ణయం.

### ప్రతిష్టాత్మకంగా విద్యా సంస్థలు:

ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి, ఐఐఎం విశాఖ, ఎన్ఐటీ తాడేపల్లిగూడెంల్లో పనుల ప్రగతిని వివరించిన అధికారులు.



ఆయా సంస్థలకు వెళ్లే రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్ కనెక్షన్ వంటి వాటిలో సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశం. అనంతపురం సెంట్రల్ వర్శిటీ పనుల తీరును వివరించిన అధికారులు. పనులు ముందుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం. ట్రైబల్ యూనివర్శిటీపై దృష్టి సారించాలన్న సీఎం.

### కోర్సుల ఇంటిగ్రేషన్:

పాలిటెక్నిక్ కోర్సుల్లో కొత్త కోర్సులను తీసుకురావాలని ముఖ్యమత్రి ఆదేశం. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి పెట్టాలన్న సీఎం కోర్సుల ఇంటిగ్రేషన్ ఉండాలన్నారు. ఇంజినీరింగ్ కోర్సులతోపాటు వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సులను అవసరాలకు అనుగుణంగా ఇంటిగ్రేషన్ చేసేలా మార్గదర్శక ప్రణాళిక తయారు చేయాలన్న ముఖ్యమంత్రి. ఉద్యోగాల కల్పన కేంద్రాలుగా పాలిటెక్నిక్ కాలేజీలను తీర్చిదిద్దాలి. దేశంలో, ప్రపంచంలో వస్తున్న కొత్త కోర్సులను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి వాటిని ఈ కాలేజీల్లో ప్రవేశపెట్టాలి.

### స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు:

నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక కాలేజీ (స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్) పెడుతున్నాం. ఇదివరకే పాటిటెక్నిక్, ఇంజినీరింగ్ లాంటి కోర్సులు పూర్తి చేసిన వాళ్ల ప్రతిభకు అక్కడ మరింత మెరుగులు పెడతారు. అలాగే చిన్న చిన్న పనులు నేర్పించడానికి కూడా కోర్సులు ప్రవేశపెడతారు.

### కెపాసిటీ బిల్డింగ్ కాంప్లెక్స్‌లు:

సామర్థ్యాన్ని పెంచేలా ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో కెపాసిటీ బిల్డింగ్ కాంప్లెక్స్‌ను తీసుకురావాలి. టీచర్లు మొదలు సచివాలయాల ఉద్యోగుల వరకు అందరిలో నైపుణ్యాలను పెంచేలా అవి ఉపయోగపడతాయి. శిక్షణ కేంద్రాలుగా కూడా ఆ కాంప్లెక్స్‌లు పని చేస్తాయి. జిల్లాల్లో మంచి సదుపాయాలనన్న కాలేజీలను, ఇతర ప్రభుత్వ శిక్షణ కేంద్రాలను ఈ కెపాసిటీ బిల్డింగ్ కోసం వాడుకునే అవకాశాలను పరిశీలించాలి. సామర్థ్యాన్ని పెంచడంలో ఐఐటీల భాగస్వామ్యం కూడా తీసుకోవాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ నీలం సాహ్ని, ఉన్నత విద్యా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్‌చంద్ర, పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్, సీఎం ముఖ్య సలహాదారు అజేయ కల్లం, ఏపీహెచ్‌ఈఆర్‌ఎంసీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, ఏపీఎస్‌సీహెచ్‌ఈ ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, సీసీఈ స్పెషల్ కమిషనర్ ఎం.ఎం.నాయక్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కుదిరిన ఒప్పందం

### నేటి అర్ధరాత్రి నుండి రెండు రాష్ట్రాల మధ్య తిరగనున్న ఆర్టీసి బస్సులు



హైదరాబాద్ (ప్రజాపాలన) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీసులు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది. మంత్రి పువ్వాడ అజయ్ సమక్షంలో అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులపై ఇరు రాష్ట్రాల అధికారులు సంతకాలు చేశారు. ఏపీలో తెలంగాణ ఆర్టీసీ 1,61,258 కి.మీ మేర బస్సు సర్వీసులను నడపనుంది. తెలంగాణలో ఏపీఎస్‌ఆర్టీసీ 1,60,999 కి.మీ నడపనుంది. కాగా.. ఏపీలో తెలంగాణ ఆర్టీసీ బస్సులను తిప్పనుంది. ఇక ఏపీఎస్‌ఆర్టీసీ తెలంగాణకు 638 బస్సులు నడపనుంది. విజయవాడ రూట్‌లో 273 తెలంగాణ ఆర్టీసీ బస్సులు నడవనున్నాయి. కర్నూలు- హైదరాబాద్ రూట్‌లలో 213 బస్సులను తెలంగాణ ఆర్టీసీ నడపనుంది. తక్షణమే ఈ ఒప్పందం అమలులోకి వస్తుందని అధికారులు వెల్లడించారు. దీంతో ఈ అర్ధరాత్రి నుంచి ఇరు రాష్ట్రాల మధ్య ఆర్టీసీ సర్వీసులు నడవనున్నాయి.

### ఎంవోయూలోని ముఖ్యాంశాలు

మంత్రి పువ్వాడ అజయ్ సమక్షంలో టీఎస్‌ఆర్టీసీ, ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్లు అవగాహన ఒప్పందంపై సంతకం. అవగాహన ఒప్పందం ప్రకారం, టీఎస్‌ఆర్టీసీ 826 బస్సులతో ఏపీలో 1,61,258 కిలోమీటర్లు, ఏపీఎస్‌ఆర్టీసీ తెలంగాణలో 638 బస్సులతో 1,60,999 కిమీ దూరం బస్సులు నడవనున్నాయి. విజయవాడ మార్గంలో, టీఎస్‌ఆర్టీసీ 273 బస్సులతో 52,944 కిలోమీటర్లు నడుస్తుంది. ఏపీఎస్ ఆర్టీసీ తెలంగాణలో 192 బస్సులతో 52,524 కిలోమీటర్లు నడుస్తాయి. కర్నూలు- హైదరాబాద్ మార్గంలో, టీఎస్‌ఆర్టీసీ ఎపిలో 213 బస్సులతో 43,456 కిలోమీటర్లు నడుస్తుంది. ఏపీఎస్ ఆర్టీసీ తెలంగాణలో 146 బస్సులతో 43,202 కిలోమీటర్లు నడుస్తుంది. వడపల్లి మీదుగా పిడుగురాల్ల/ గుంటూరు మార్గంలో, టీఎస్‌ఆర్టీసీ ఏపీలో 57 బస్సులతో 19,044 కిలోమీటర్లు, ఏపీఎస్ ఆర్టీసీ తెలంగాణలో 88 బస్సులతో 20,238 కిలోమీటర్లు నడుస్తుంది. మాచర్ల మార్గంలో, టీఎస్‌ఆర్టీసీ ఏపీలో 66 బస్సులతో 14, 158 కిలోమీటర్లు నడపనున్నది. ఏపీఎస్ ఆర్టీసీ తెలంగాణలో 61 బస్సులతో 16,060 కిలోమీటర్లు నడపనున్నది. నూజివీడు తిరువూర్, భద్రాచలం- విజయవాడ మార్గంలో టీఎస్ ఆర్టీసీ అదే కిలోమీటర్లు నడిపేందుకు సిద్ధం. అంటే తెలంగాణ, ఏపీలో 48 బస్సులతో 12,453, ఏపీఎస్ ఆర్టీసీ తెలంగాణలో 65 బస్సులతో 14,026 కిలోమీటర్లు నడుస్తాయి. ఖమ్మం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం మార్గంలో తెలంగాణ.. ఏపీలో 35 బస్సులతో 9, 140 కిలోమీటర్లు, ఏపీ తెలంగాణలో 58 బస్సులతో 11,541 కిలోమీటర్లు తిప్పనున్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో టీఎస్ ఆర్టీసీ ఏపీలో 62 బస్సులతో 19,004 కిలోమీటర్ల కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఏపీఎస్ ఆర్టీసీ తెలంగాణ నుంచి ఈ మార్గంలో బస్సులు నడపదు. సత్తుపల్లి- ఏలూరు (2 మార్గాలు), భద్రాచలం, మిగిలిన మార్గాల్లో కల్లూగుడెం, సత్తుపల్లి, విజయవాడ మార్గం మరియు ఇతర మార్గాల ద్వారా టీఎస్ ఆర్టీసీ ఏపీలో 62 బస్సులతో 8,159 కిలోమీటర్లు, ఏపీఎస్ ఆర్టీసీ తెలంగాణలో 28 బస్సులతో 3,408 కిలోమీటర్లు బస్సులు నడపనున్నాయి.

## పోలవరం బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే: మంత్రి బొత్స

అనంతపురం (ప్రజాపాలన) : పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అని, దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి బొత్స సత్యానారాయణ మరోసారి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి ప్యాకేజీకి అంగీకరించారని ఆయన అన్నారు. పోలవరంపై చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి బొత్స తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన సోమవారం రోజున మీడియాతో మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోలవరం పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రతి విషయాన్ని వక్రీకరించడం చంద్రబాబుకు అలవాటేనని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలతో బకాయిపెట్టిన 2300 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విడుదల చేశారని మంత్రి బొత్స ఈ సందర్భంగా గుర్తు చేశారు. టీడీపీ రైతు ద్రోహి అని ఆయన మండిపడ్డారు. కోవిడ్ పేరుతో దోపిడీ చేసే ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన చర్యలు తప్పవని బొత్స హెచ్చరించారు. రోగులను ఇబ్బందులు పెట్టే ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ అనుమతులు రద్దు చేస్తామన్నారు.



హంద్రీనీవా నీటి పంపకాలపై స్పష్టమైన ప్రణాళికలు ఉన్నాయని, చెరువులు, ఆయకట్టుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండకూడదని మంత్రి బొత్స సూచించారు.

## నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం: సుచరిత

### విద్యార్థిని వరలక్ష్మి కుటుంబానికి రూ.10 లక్షల చెక్ అందజేత

విశాఖపట్నం (ప్రజాపాలన) : ప్రేమోన్మాదానికి బలైన ఇంటర్ విద్యార్థిని వరలక్ష్మి కుటుంబానికి హోంమంత్రి మేకతోటి సుచరిత రూ.10 లక్షల చెక్‌ను అందజేశారు. సోమవారం వరలక్ష్మి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ వరలక్ష్మి ఘటన చాలా




బాధాకరమన్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోందని, నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు. వరలక్ష్మి కుటుంబానికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తామన్నారు. 'ఈ హత్యలో నిందితునికి ఇతరులు సహకరించరన్న కోణంలో విచారణ కొనసాగుతోంది. ప్రతి విద్యార్థి దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నాం. టీనేజ్ వయసులో అమ్మాయిల ప్రవర్తనపైనే కాదు, అబ్బాయిల కదలికలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. వరలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందని చెప్పడానికే 10 లక్షల సహాయం అందించామ'ని హోంమంత్రి తెలిపారు. నిందితుడు అఖిల్‌కు మరికొంతమంది సహకరించారని ఆరోపించిన వరలక్ష్మి తల్లిదండ్రులు.. అఖిల్‌కు రౌడీషీటర్లతో సంబంధాలున్నాయని తమకు రక్షణ కల్పించాలని సుచరితను కోరారు. వారికి రక్షణ కల్పించాలని పోలీసులను సుచరిత ఆదేశించారు.

## స్కూల్స్ రీ ఓపెన్.. తొలి రోజు 80% హాజరు

తాడేపల్లి (ప్రజాపాలన) : రాష్ట్ర వ్యాప్తంగా నేడు(సోమవారం) పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సరేష్ పేర్కొన్నారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాఠశాలలు, కళాశాలలకు వస్తున్నారన్నారు. ఈ మేరకు సోమవారం సాక్షి టీవీతో మంత్రి మాట్లాడారు. మొదటి రోజు దాదాపు 80 శాతం హాజరు ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటికే చాలా పాఠశాలలు 'నాడు-నేడు' కార్యక్రమం కింద అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు జగనన్న విద్య కానుక ఇచ్చామని, అన్ని వసతులు వారికి అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థుల్లో కోవిడ్ పట్ల అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కోవిడ్ నేపథ్యంలో అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకున్నాం.



# రోడ్ల పరిస్థితి పై జూమ్ యాప్ మీటింగ్ ద్వారా అధికారులకు వివరించిన సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు




చిల్లకల్లు (ప్రజాపాలన) : జగ్గయ్యపేట నియోజకవర్గంలో ముక్త్యాల, అగ్రహారం, వత్సవాయి, గంగ్రాయి, బుధవాడ బండిపాలెం, కొనకంచి, షేర్ మహమ్మద్ పేట లాంటి పలు గ్రామాలలో పలు రోడ్లు పూర్తిగా వర్షం వల్ల, కృష్ణా నది వల్ల ముంపు వల్ల పూర్తిస్థాయిలో రోడ్లు పాడైపోయాయి. దీనిపై ప్రజల ఇబ్బందులు పరిగణలోకి తీసుకొని జగ్గయ్యపేట సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు జూమ్ యాప్ ద్వారా మీటింగ్ నిర్వహించడం జరిగింది. దీనితో పలువురు వక్తలు వారు పడుతున్న ఇబ్బందులపై ఆర్ అండ్ బి అధికారి నరేంద్ర దృష్టికి జూమ్ యాప్ ద్వారా తీసుకొని రావడం జరిగినది. ప్రధానంగా రోడ్డు పూర్తిగా పాడైనాయని దీనికి కారణం వర్షాలు, ఫ్లడ్ ముంపు వల్ల మరియు రోడ్డు కెపాసిటీకి మించి సిమెంట్ ఫ్యాక్టరీల బారీ వాహనాల ఓవర్ లోడ్ ట్రాన్స్ పోర్టు వల్ల రోడ్లు పూర్తిస్థాయిలో పాడైనాయని తెలియజేసారు. భారీ వాహనాలు గ్రామం నుండి వెళ్ళుతున్న కనీసం దుమ్ము లేవకుండా నీళ్ళు కూడా చలటం లేదని,ఇప్పటికే భారీ వాహనాల వల్ల వాహనాల నుండి ప్రమాదాలు జరగటమే కాకుండా 15 మందికి పైగా ప్రమాదాలకు గురై మరణించటం జరిగిందని, కనీసం రోడ్ల వెంబడి చెట్లను సైతం తొలగించటం లేదని, రోడ్ల వెంబడి ఆక్రమణలు సైతం జరుగుతున్నాయని జూమ్ యాప్ లో అధికారితో వాపోయారు.

వెంటనే అక్రహారం, ముక్త్యాల గ్రామ ప్రజలతో, సిమెంట్ కర్మాగారాల వారితో, మ్యెటర్ వేహికిల్ అధికారితో, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖ, రెవెన్యూ, గ్రామపంచాయతీ, మీడియా వారితో కలిసి మీటింగ్ వేసి రోడ్లను కొత్తగా వేయాలని, దీనికి సిమెంట్ ఫ్యాక్టరీ వారిని భాద్యును చేయాలని పలువురు తెలియజేసారు. దీని పై స్పందించిన ఆర్ అండ్ బి జేఈ నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ విప్,శాసన సభ్యులు సామినేని ఉదయభాను చొరవతో ఎస్టిమేషన్లను వేసి ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలియజేసారు. రోడ్డు ఆక్రమణ దారులకు ఇప్పటికే తొలగించమని నోటీసులు ఇచ్చామని, రోడ్డు కిరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమాని సకాలంలో స్పందించి అధికారుల దృష్టికి జూమ్ యాప్ ద్వారా తీసుకెళ్ళిన సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు కి ప్రత్యేక అభినందనలు మాట్లాడిన వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీసీ నియ్జోజక వర్గ అధ్యక్షులు గడ్డం రాంబాబు, మాజీ అగ్రహారం యంపిటిసి గుండ్ల కృష్ణారావు,కర్లపాటి ట్రస్టు అధ్యక్షులు కర్లపాటి శ్రీనివాసరావు, యం ఉమా, ప్రేమజలా, నరేష్, బి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులు ప్రభుత్వ నిభందనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవన్న మ్యెటర్ వేహికిల్ ఇన్స్ పెక్టర్ యండియల్ సిద్దిక్



తొర్రగుంటపాలెం (ప్రజాపాలన) : జగ్గయ్యపేట పట్టణం ఆర్.టి.ఒ కార్యాలయం వద్ద మ్యెటర్ వేహికిల్ ఇన్స్ పెక్టర్ యండియల్ సిద్దిక్ గారు ఆటో కార్మికులతో అవగాహన సమావేశాని నిర్వహించారు. ఈ సంధర్భంగా యండియల్ సిద్దిక్ గారు కార్మికులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతంలో అధికంగా ప్యాసెంజర్ని, బస్సు ఛార్జీల కన్న రెట్టింపు డబ్బులను ప్యాసింజర్ దగ్గర నుండి వసూలు చేస్తున్నట్లుగా, కరోనా జాగ్రత్తలు పాటించటం లేదని పలు ఆరోపణలు ఆటో వారి మీద వస్తున్నాయని ఆయన అన్నారు. ఇది సరైంది కాదని అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేసారు. ప్రతి ఆటో స్టాండ్ వారు ఆటోలో ప్రయాణించే వారికి కనబడేలా ప్రతి స్టేజికి బస్సు ఛార్జీ ఎంతో వ్రాసి ప్యాసింజర్ వద్ద నుండి అంతే తీసుకోవాలని, కిరాయి అయితే కిరాయి వారితో మాట్లాడుకొని డబ్బులు తీసుకోవాలని, ఆటోలో ముగ్గురు కన్న ఎక్కువ ఎక్కించ వద్దని, ముందు ఎవరిని కూర్చోబెట్టకూడదని,ఆటోలో వేళాడీ ప్రయాణించే ఆటోలను సీజ్ చేస్తామని, మాస్కులు లేకూండా ప్రయాణం చేయటం సరైంది కాదని ఆటో వారిని హెచ్చరించారు. ప్రత్యేకంగా స్కూల్ పిల్లల కొరకు పెట్టిన ఆటో వారు ఖచ్చితంగా ఆటోని ప్రతి రోజు శానిటైజ్ చేయాలని, డ్రైవర్ తో సహా పిల్లలకి మాస్కులు ధరించాలని, ముగ్గురు పిల్లల కన్న ఎక్కువ పిల్లలను ఎక్కించిన అట్టి ఆటోలను సీజ్ చేయబడుతుందని ఆయన తెలియజేసారు. ప్రతి ఆటో తోలే డ్రైవరు ఖచ్చితంగా లైసెన్స్ ని కలిగి ఉండాలని, ఆటో కాగితాలు ఫోర్స్ లో ఉండాలని,ఇన్సూరెన్స్,పొల్యూషన్ ని ఖచ్చితంగా ఉండాలని, ఆటోలో అక్రమంగా మద్యంగాని, గంజాయి గాని తరలించవద్దని లేనియెడలా ప్రభుత్వ నిభందనల ప్రకారం కేసు నమ్మెదు చేయటమే కాకుండా భారీ జరిమానాలకు గురికావద్దని ఇదే చివరి సారి చెప్పటమని తరువాత కార్మికులు బాదపడవద్దని మ్యెటర్ వేహికిల్ ఇన్స్ పెక్టర్ యండియల్ సిద్దిక్ ఆటో కార్మికులకు సామాజిక దూరం పాటిస్తూ హెచ్చరికలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మ్యెటర్ వేహికిల్ కార్యాలయ సిబ్బంది,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పది రోజుల్లోనే పింఛన్ అందిస్తూ నూతన వరవడికి శ్రీకారం



కంచికచర్ల నవంబర్2 (ప్రజాపాలన) : చర్మకారులు మ రియు డప్పు కళాకారులకు మంజూరు కావడం చా లా సంతోషంగా ఉందని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు మండల పరిధిలోని వేములపల్లి గ్రామంలో నూతనంగా

## 80 లక్షల నిధుల అంచనా విలువతో నూతనంగా గ్రామ సచివాలయ భవనం



కంచికచర్ల నవంబర్ 2 (ప్రజాపాలన) : ప్రజల సంక్షేమం ,రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు వంటివని నందిగామ ఎమ్మెల్యే మొండితోక.జగన్ మోహన్ రా వు పేర్కొన్నారు మండల పరిధిలోని పెండ్యాల గ్రా మంలో రూ. 80 లక్షల నిధుల అంచనా విలువతో నూతనంగా నిర్మించనున్న గ్రామ సచివాలయ భవ నం-1, గ్రామ సచివాలయ భవనం-2 లకు సోమవారం ఆయన అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పా రదర్శక పాలనందిచేందుకే ముఖ్యమంత్రి వై.య స్.జ గన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ -వాలంటరీ వ్యవ స్థలను రూపొందించారని తెలిపారు అదేవిధంగా గ్రా మ స్థాయి లోనే అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్.జగన్ కృషి చేస్తున్నారని, సచివాలయ సిబ్బంది- వాలంటీర్లు కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చే యాలని సూచించారు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు ఈ కా ర్యక్రమంలో మార్త. శ్రీనివాసరావు, బండి. మల్లికార్జున రావు, పరిటాల. రామకోటేశ్వరరావు (రాము) అధికా రులు, సచివాలయ సిబ్బంది మరియు వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంజూరైన చర్మకారుల మరియు డప్పు కళాకారుల 60 మందికి సోమవారం ఎమ్మెల్యే చేతులమీదుగా అంద జేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఆరు నెలలకు ఏడాదికి ఒక సారి మాత్రమే పెన్షన్ మంజూరు అయ్యావని కానీ రా ష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పింఛన్ దరఖాస్తు చేసుకున్న పది రోజుల్లోనే పింఛన్ అంది స్తూ నూతన వరవడికి శ్రీకారం చుట్టారని ఆయన తె లిపారు అలాగే కులమతాలు పార్టీలు రాజకీయాలతో పని లేకుండా అర్హులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించి అవ్వాతాతలకు అండగా నిలుస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడ్పిటిసి అభ్యర్థిగా నేడు పోటీ చేయనున్న వేల్పుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ గ్రీవెన్స్ సెల్ నెంబర్ను ఆవిష్కరించిన విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట (ప్రజాపాలన) : జగ్గయ్యపేట పట్టణ పురపాలక సంఘ ప్రజలకు మరింత సేవలు మీ ఇంటి వద్దకే అందించడానికి పురపాలక సంఘ పరిధిలో గ్రీవెన్స్ సెల్ - ఫిర్యాదుల పరిష్కరణ నెంబర్ 9390939891 గల కరపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. సోమవారం వారి నివాసంలో పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ వేదికగా పట్టణంలోని ఆయా ప్రాంతాలలో సమస్యలు, సలహాలను ఫోటోలు తీసి సమాచారం 9390939891 నెంబర్ కు పంపినట్లు అయితే మున్సిపల్ అధికారులు ఆయా సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు



చందర్లపాడు నవంబర్ 2 (ప్రజాపాలన) : సిపిఎం పార్టీ చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో తోట రావులపాడు గ్రామంలో ఇంటింటికి సిపిఎం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం చందర్లపాడు మండల నాయకులు వేల్పుల ఏసోబు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమానికి కలిసిరావాలని సిపిఎం పార్టీ పిలుపుమేరకు నవంబర్ 1 నుండి 15వ తారీఖు వర కు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జ రుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. దేశ వ్యాప్తంగా కరోనా వైపరీత్య ఒకవైపు మరోవైపు ఉ పాధి దెబ్బతినే ప్రజల ఆదాయాలు అడుగంటి అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో పూ ర్తిగా విఫలమైందని. కార్మిక చట్టాలను రద్దు చేసి హ క్కులను హరించి కార్మికుల హక్కులు లేని బానిసలుగా మారుతున్నది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వ కుండా విభజన హామీలను జరపకుండా పోలవరం ప్రాజెక్టు నిధుల్లో కోత పెట్టి బిజెపి. ఇప్పటికీ రాష్ట్ర ప్ర భుత్వం నవ రత్నాల పేరుతో కొన్ని సంక్షేమ చర్యలు చేపట్టిన ప్రజలు ఉపాధి ఆదాయాన్ని పెంచేందుకు కనీస చర్యలు చేపట్టలేదు.


అసంఘటిత రంగ కార్మికులకు ఉ పయోగపడే కనీస వేతనాలు నియమించ లేదు. లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు కరో నా సహాయం అందించలేదు సంక్షేమ బోర్డు నిధులను మళ్ళించారు. ఆరు మాసాల నుండి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గ్రామంలో అక్కడక్కడా డ్రైనేజీలు సరిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ప్రజా సంఘం నాయకులు దేవల్లవెంకటేశ్వరరావు మందా ప్రసన్న తది తరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ కాలం తర్వాత తెరుచుకున్న పాఠశాలలు




చీరాల (ప్రజాపాలన) : ఎనిమిది నెలల సుదీర్ఘ కాలం తర్వాత ప్రభుత్వ పాఠశాలలు తెరుచుకున్నాయి. కోవిడ లాక్ డౌన్ వల్ల ఇన్నాళ్లు పాఠశాలకు దూరంగా ఉన్న విద్యార్థులు సోమవారం బడి బాట పట్టారు. కోవిడ్ నియమ నిబంధనలను అనుసరిస్తూ పాఠశాలలను తెరవడం జరిగింది. ఒక్కో తరగతి గదికి పన్నెండు నుండి పదహారు మంది విద్యార్థులను మాత్రమే కూర్చోపెడుతున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ఒక్కో విద్యార్థికి మూడు మాస్క్ లు అంద చేశారు. సామాజిక దూరం పాటిస్తూ ఉండాలని అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఒక్కో పాఠశాలలో యాభై మంది విద్యార్థులను అనుమతించామన్నారు. ప్రభుత్వం విధించిన అన్ని నియమాలను పాటిస్తున్నాము అని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు.

# 60 వేల రూపాయల నోటు పుస్తకాలు అందించిన మస్తాన్ రావు సేవలు అభినందనీయం







కోడూరు (ప్రజాపాలన) : కోడూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు 60 వేల రూపాయలు ఖరీదు చేసే నోటు పుస్తకాలు అందించిన పుడత్తు మస్తాన్ రావు (మస్తాన్ ఫ్యాన్సీ) వారి సేవా స్ఫూర్తి అభినందనీయం అని కోడూరు మండల విద్యాశాఖ అధికారి టి వి ఎమ్ రామదాసు అన్నారు. కోవిడ్ 19 నిబంధనల ప్రకారం సోమవారం నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న ఈ సందర్భంగా విద్యార్థుల చదువు కోసం వారు చూపిన చొరవ ఎనలేనిదని కోడూరు విద్యా కుటుంబంపై ఉన్న వారి నమ్మకానికి అనుగుణంగా పిల్లలను చదువులలో ఉన్నతమైన విద్యార్థులగా తీర్చిదిద్దుతామని కోడూరు విద్యా కుటుంబంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఐకమత్యంతో గత కొంత కాలంగా విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు తగిన విధంగా పాఠశాలలు అభివృద్ధి చేసే విషయంలో వారు చేస్తున్న కృషిని గుర్తించి పలువురు గొప్ప మనసుతో అభినందిస్తూ వారి సహకారం అందిస్తున్నారని అందులో భాగంగానే మస్తాన్ ఫ్యాన్సీ వారు ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా విద్యార్థులకు ఉపయోగకరమైన నోటు పుస్తకాలను 12 పాఠశాలలలోని 450 మంది విద్యార్థులకు అందించడంకోసం కోడూరు ఎం ఆర్ సి కార్యాలయానికి పుస్తకాలను తీసుకు రావడం గొప్ప విషయమని అన్నారు ఈ సందర్భంగా పుడత్తు మస్తాన్ రావు వారికి కోడూరు విద్యా కుటుంబం తరఫున విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# భారీగా గుట్కా స్వాధీనం ఇరువురి అరెస్ట్

### తీగలాగితే డొంక కదిలింది




నందిగామ 2నవంబర్ (ప్రజాపాలన) : తీగలాగితే డొంక కదిలింది అనేసామెత ఇక్కడ చోటుచేసుకుంది. పెనుగంచిప్రోలు ఎస్సై రామకృష్ణ కోపూరి. నాగబాబు అ నేవ్యక్తి నిషేదిత గుట్కా మరియు ఖైనీ తదితరాలు అమ్ముచున్నాడనే సమాచారంతో ఇంటిమీద సోదా చేయగా 89000 రూపాయిల విలువగల గుట్కా లభించినది. ఎక్కడినుండి లభించాయనిఆరా తీయ గా నందిగామ గుట్కా మాఫియా బచ్చు.వెంకట రా మలింగేశ్వరరావు అలియాస్ శివ దగ్గర 12,15000 సరుకు స్వాధీన పర్చుకున్నారు. వీరిరువురిని డిఎస్పీ రమణమూర్తి జగ్గయ్యపేట సీఐ చంద్రశేఖరరావు ఆ ధ్వర్యంలో మీడియా ముఖంగా హాజరుపర్చారు.

# విద్యుత్ ఉద్యోగుల నిరసన



నరసరావుపేట (ప్రజాపాలన) : విద్యుత్ ఉద్యోగులరాష్ట్ర జాయింట్ యక్షన్ కమిట్ ఆదేశాలమేరకు నరసరావుపేట విద్యుత్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు ఈసందర్భంగా విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలి అని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమములో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏడుకొండలు నరసరావుపేట డి1 సెక్షన్ అధికారి రాంబాబు అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి రజనీ బాబు జూనియర్ ఇంజనీర్ ఎ. చంద్ర శేఖర్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బంగారయ్య , శ్రీనివాస రావు ఫోర్మన్, దరియావలి వెంకటరావు, మహిళా ఉద్యోగులు వివిధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు అందరూ పాల్గొని తమ నిరసన తెలిపారు ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన చర్చలలో కనీసం డి. ఎ విషయం లో కూడా నిర్ణయం తీసుకోకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని అనటం చాలా విచారించదగ్గ అంశం అని ఈ యొక్క భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయి అని తదుపరి విద్యుత్ ఉద్యోగులు అందరూ రిలే నిరాహార దీక్షలు చేపడతాము అని జాయింట్ యక్షన్ కమిటీ నాయకులు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం







నరసరావుపేట (ప్రజాపాలన) : నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, జాతీయ అధికార ప్రతినిధి నజీర్ అహ్మద్, విభిన్న ప్రతిభావంతుల మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దారు నాయక్, లాల్ వసీర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. దుల్హన్ రంజాన్ తోఫా ఇమామ్,మౌజన్లకు, గౌరవ వేతనం ములకలూరు వద్ద నిర్మించిన బాలికల వసతి గృహం ఐటిఐ కాలేజ్, పెద్ది రెడ్డి పాలెం వద్ద నిర్మాణంలో ఉన్న బాలుర ,బాలికల రెసిడెన్షియల్ స్కూల్ వీటన్నిటిని పూర్తిచేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ముస్లిం నాయకులు, కార్యకర్తలను చైతన్యపరిచే విధంగా ప్రతి కమిటీలలో ముస్లిం లకు తగిన ప్రాధాన్యత పార్టీ ఇస్తుందని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు నేను అండగా ఉంటానని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రతి ముస్లిం సోదరులకు అండగా ఉండి రాబోయే రోజుల్లో అందరం కలిసి తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నాన్ షరీఫ్, యాడ్స వలి, కరీముల్లా, బడే బాబు, సైదావలి, అబ్దుల్ రజాక్, సైదా వలి, అమీర్ వలి, మబు భాష, రఫీ, మీరావలి, మహమ్మద్ హుస్సేన్, మబూ, భాష, తమ్మి, సుభాని, కాసిం పీరా, ఖలీల్, మస్తాన్వలి, సుభాని, మీరావలి, రసూల్, కరిముల్లా, మస్తాన్వలి, రసూల్ ,నర్సింగ్ వలి, సైదా వలి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ కాలం తర్వాత ప్రారంభమైన పాఠశాలలు



పొన్నూరు (ప్రజాపాలన) : కరోన మహమ్మారి వల్ల సుదీర్ఘ కాలం పాఠశాలలు మూతపడ్డాయి. ఈ విద్యా సంవత్సరం ఉంటుందో లేదో అని అనుకున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వ పాఠశాలలు సోమవారం ప్రారంభమయ్యాయి. దింతో విద్యార్థులు బడి బాట పట్టారు. ప్రతి తరగతికి ఒక టీచర్ 16 మంది విద్యార్థులు మాత్రమే ఉండేటట్లు ఏర్పాటు చేశారు. 9,10 విద్యార్థులకు మాత్రమే ప్రస్తుతం అవకాశం కల్పించారు. కోవిడ్ నిభంధనలు పాటిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు ఉపాధ్యాయులు. ప్రతి విద్యార్థికి మూడు మాస్కులు, చేతులు కడుక్కోడానికి డెట్టాల్, వంటివి ఏర్పాటు చేశారు. అలాగే మధ్యాన భోజనానికి ఎవరి పళ్లెం వారికి ఇచ్చి సబ్బుతో శుభ్రంగా కడిగించామన్నారు. అందరికి ఒకే సారి లేకుండా భౌతిక దూరం పాటిస్తూ భోజనం ఏర్పాటు చేశారు. పట్టణంలోని పలు పాఠశాలలో కోవిడ్ జాగ్రత్తలు తీసుకొని మాధ్యాన భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

# దేశానికే సీఎం జగన్ ఆదర్శంగా నిలిచారు..

## బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రులు




విజయవాడ (ప్రజాపాలన) : బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని మంత్రి కొడాలి నాని అన్నారు. సోమవారం కృష్ణా జిల్లాలోని నలుగురు బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్లు, 34 మంది డైరెక్టర్లకు తమ్మలపల్లి కళాక్షేత్రంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, పార్థసారధి, జోగి రమేష్, వసంత కృష్ణప్రసాద్, దూలం నాగేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, కైలే అనీల్, కొక్కిలిగడ్డ రక్షణ నిధి, నేతలు బొప్పన భవకుమార్,దేవినేని అవినాష్, పూనూరు గౌతంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ "బీసీలకు అండగా నిలిచిన ఎన్టీఆర్‌ని చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు. పార్టీని లాక్కొని బీసీలను ఓటు బ్యాంకుగా మార్చేశారు. బీసీలకు ఎన్టీఆర్ లేని లోటును దివంగత మహానేత వైఎస్సార్ తీర్చారు. ఐదేళ్ల పాలనలో అందరి హృదయాల్లో చెరగని ముద్రలా నిలిచారు. తండ్రి లేని లోటుని తనయుడు వైఎస్ జగన్ తీరుస్తున్నారు. బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి వైఎస్ జగన్ బాటలు వేస్తున్నారు. చైర్మన్లు, డైరెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేసి పదవులకు న్యాయం చేయాలి. మరో 30 ఏళ్లు వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని" మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

### అన్ని రంగాల్లో బీసీలకు పెద్దపీట: పెద్దిరెడ్డి

బీసీల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. 56 బీసీ కార్పొరేషన్లకు ఛైర్మన్లు, 672 మంది డైరెక్టర్లను నియమించాం. బీసీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థతో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

### బీసీల అభ్యున్నతికి బాటలు: మోపిదేవి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతికి బాటలు వేశారని ఎంపీ మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. " కొన్ని సామాజిక వర్గాలకే పరిమితమైన పదవులను సీఎం జగన్ విస్తృత పరిచారు. చిన్న చిన్న కులాల నుంచి కూడా ప్రతినిధులకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించారు. కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేయాలి. బీసీల జీవితాల్లో సీఎం జగన్ వెలిగించిన చిరుజ్యోతి మహోజ్వల జ్యోతిగా మారుతుందని" మోపిదేవి పేర్కొన్నారు.

### బలహీన వర్గాల్లో విప్లవాత్మక మార్పులు: పార్థసారధి

బలహీన వర్గాల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు. రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టాయన్నారు. 70 శాతం ఉన్న వెనకబడిన కులాలను ఓటు బ్యాంకుగానే చూశారన్నారు. దివంగత మహానేత వైఎస్సార్ పాలనలో బీసీలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. బీసీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పెట్టారని తెలిపారు. ఇంటికో ఇంజనీర్ ఉన్నాడంటే అది వైఎస్సార్ చలువేనన్నారు.

ఇప్పుడు అదే తరహాలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలు గురించి ఆలోచించారని, బీసీ కులాల సమస్యల పరిష్కారానికి కమిటీ వేసి నివేదికలు తెప్పించుకున్నారన్నారు. బీసీ గర్జనలో చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చారని తెలిపారు. సమస్యలు చెప్పేందుకు వెళ్తే బలహీనవర్గాల వారిని తోకలు కత్తిరిస్తా, తోలు తీస్తాననన్న వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లలో యాభై శాతం మహిళలకే కేటాయించిన గొప్ప వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌కు బీసీలు, మహిళలు రుణపడి ఉండాలని పార్థసారధి అన్నారు.

### బాధ్యతాయుతంగా పనిచేయాలి: మల్లాది విష్ణు

బడుగు,బలహీన వర్గాలకు సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బీసీ నేత మోపిదేవి వెంకటరమణకు ఇస్తున్న ప్రాధాన్యతే అందుకు నిదర్శనమని చెప్పారు. కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు బాధ్యతాయుతంగా పనిచేసి లక్ష్యాలను సాధించాలని విష్ణు పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ నేత దేవినేని అవినాష్ మాట్లాడుతూ బీసీలంటే బ్యాక్ వర్డ్ కాస్ట్ కాదు.. బ్యాక్ బోన్ అని చాటి చెప్పిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు.

### చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలి: జోగి రమేష్

బీసీలలో 2019 ఎన్నికల్లోనే చైతన్యం రగిలిందని ఎమ్మెల్యే జోగి రమేష్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో బీసీల దమ్మేంతో చూపిస్తాం. "139 కులాలు బీసీలో ఉన్నాయని గుర్తించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్. పాదయాత్రలో చెప్పిన విధంగా బీసీల అభ్యున్నతికి బాటలు వేశారు. అసెంబ్లీ మొదటి సెషన్‌లోనే బీసీలకు 50 శాతం అవకాశాలకు చట్టం తెచ్చారు. బలహీన వర్గాలకు అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ బాటలో అడుగులు వేద్దామని" ఆయన పిలుపునిచ్చారు. జగనన్న పాలనలో బీసీలకు చట్టసభల్లో కూడా అవకాశాలు పెరుగుతాయన్నారు. బీసీలను చిన్నచూపు చూసిన చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలని జోగి రమేష్ పేర్కొన్నారు.

# జనసేన పార్టీ శక్తి శ్రమ యువకులే : రేఖగౌడ్

## జనసేనపార్టీలో చేరిన 60 మంది యువకులు







గోనెగండ్ల (ప్రజాపాలన) : గోనెగండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది యువకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ లో చేరారు, ఈ సంధర్భంగా రేఖగౌడ్ మాట్లాడుతూ రాజకీయాల్లో యువత ఆవశ్యకత ఎంతో కీలకమని పార్టీకి కీలకం యువశక్తినే పార్టీ శ్రమశక్తి అన్నారు, జరుగుతున్న అవినీతిపై ప్రశ్నించేతత్వం యువతతోనే సాధ్యమని ఎవరు సాహసించని విధంగా అత్యధిక స్థానాల్లో యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తూ ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ జనసేనపార్టీ అని కొనియాడారు, రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన యువతను గుర్తిస్తామని వాడ వాడలో జనసేన జెండా ఎగిరేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని అన్నారు, సమస్య ఏదైనా పరిష్కరించే మార్గం జనసేనకే సాధ్యమనేలా ప్రజలు గుర్తించేలా పనిచేద్దామని ప్రస్తుతం ఎక్కడ చూసినా భవననిర్మాణ కార్మిక రంగం చతికిలపడిందని అధిక వర్షాలకు రైతులకు తీవ్రనష్టం వాటిల్లిందని కార్మికులకు ఇసుక కొరత తీర్చాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కృషిచేస్తు కొన్నిచోట్ల జరుగుతున్న అవినీతిపై పోరుకు సిద్ధం కావాలని అన్నారు, సేవా మార్గాల్లో అధినేత అడుగు జాడల్లో నడుస్తూ భావితరాల భవిష్యత్ కోసం పనిచేస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ ఆశయలకు అనుగుణంగా పనిచేసి ప్రతి జనసేన యువకుడు సైనికుడే అనేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల పరిధిలోని పుట్టపాశం, కైరవాడి, కులుమాల కున్నూరు గంజాహళ్లి, గ్రామాలకు చెందిన యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

### గోనెగండ్ల మండల కమిటీ ఎన్నిక

ఎమ్మిగనూరు జనసేనపార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ గోనెగండ్ల మండల నూతన కమిటీని ప్రకటించారు,మండల అధికార ప్రతినిధిగా ఎ జాని, మండల ప్రధానకార్యదర్శిగా రామాంజనేయులు,వీర మహిళ అధికార ప్రతినిధిగా పద్మావతి, కార్యనిర్వహన కార్యదర్శులుగా ఖాసీం,భాస్కర్,ప్రచార కార్యదర్శిగా హరికృష్ణ, కార్యదర్శులుగా,జనార్దన్,షఫీ లను నియమించారు,పార్టీని బలోపేతం చేయుటకు మండల కమిటీలో ఎన్నికైన నాయకులు సైనికుల్లా పనిచెయ్యాలన్నారు, గోనెగండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామలలో గ్రామ కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 03, నవంబర్ 2020

# చరిత్రను మార్చే ప్రయత్నమా..?

భారతదేశ ప్రాచీన చరిత్రను అధ్యయనం చేయడానికి భారతప్రభుత్వం నియమించిన కమిటీ, మేధావులు, రాజకీయ నాయకుల నుంచి విమర్శల నెదుర్కుంటున్నది. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న అజెండాపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్టోబర్ 14, 2014న ప్రధాని నరేంద్రమోడీ గణేశ్‌కు సంబంధించిన ప్లాస్టిక్ సర్జరీ గురించి అశాస్త్రీయమైన ప్రకటన చేశాడు. ''మనం మహాభారతంలో కర్ణుని గురించి చదివే ఉన్నాం. మనం లోతుగా ఆలోచించినట్లయితే మహాభారతంలో కర్ణుడు, తన తల్లి గర్భం నుంచి జన్మించలేదని గ్రహిస్తాము. దీనర్థమేమంటే జన్యుశాస్త్రం ఆనాడే ఉన్నదని భావించాలి. అందువల్ల కర్ణుడు తన తల్లి గర్భం వెలుపల పుట్టి ఉంటాడు. అదేవిధంగా మనం గణేష్‌ను పూజిస్తాము''. మోడీ ముంబాయిలో వైద్య బృందంతో మాట్లాడుతూ, ఆనాడే ఒక ప్లాస్టిక్ సర్జన్ ఉండి ఉంటాడని, మానవుని శరీరంపై ఏనుగు తలను అమర్చి ప్లాస్టిక్‌సర్జరీని ఆనాడే సాధన చేసి ఉండి ఉండవచ్చుని చెప్పుకొచ్చారు. ఆనాటి నుంచి చరిత్రకు, పురాణాలకు మధ్య ఉన్న వ్యత్యాసం మసకబారి పోయింది. తరచుగా చరిత్రను తిరగరాసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. చరిత్రకు, పురావస్తుశాస్త్రానికి మధ్య ఉన్న అస్పష్టతను తొలగించేందుకు, భారతీయ సంస్కృతిని అధ్యయనం చేసేందుకు ఒక కమిటీని ప్రకటించారు. పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి ప్రహ్లాద్‌పటేల్ లోక్‌సభలో రాతపూర్వక సమాధానం ఇస్తూ, భారతీయ సంస్కృతి పుట్టుక, పరిణామాన్ని గురించి సమగ్రమైన అధ్యయనం చేసేందుకు 16 మందితో ఒక కమిటీని నియమించినట్లు తెలిపారు. ఆ కమిటీ 12000 సంవత్సరాల నుంచి నేటివరకు ప్రపంచంలోని ఇతర సంస్కృతులతో సమన్వయం చేసేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. నియమించిన కమిటీలో కె.ఎన్. దీక్షిత్, (భారత పురావస్తు సొసైటీ అధ్యక్షులు, న్యూఢిల్లీ), ఆర్.ఎస్. బిక్షిత్, (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ జాయింట్ డైరెక్టర్ జనరల్), బి.ఆర్. మణి, (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్), సంతోష్ శుక్ల, (నేషనల్ మ్యూజియం మాజీ డైరెక్టర్ జనరల్), జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ సంస్కృత ప్రత్యేక అధ్యయన కేంద్రం నుంచి పి.ఎన్. శాస్త్రి, ఎం.ఆర్. శర్మ, వైఎస్ ఛాన్సలర్ రాష్ట్రీయ సంస్కృత సంస్థ, ఛైర్మన్ సంఫ్? మార్గ్ బ్రాహ్మిణ్ ఫెడరేషన్, రమేష్ కుమార్‌లు కాక, వైస్ ఛాన్సలర్, లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం కమిటీలో సభ్యులుగా ఉన్నారు. దక్షిణ భారతదేశం నుంచి ఒక్క ప్రతినిధిని కూడా నియమించలేదు. నియమించకపోవడం ద్రవిడ సంస్కృతి ప్రాముఖ్యతను విస్మరించినట్టే అవుతుంది. కమిటీలో ఒక్క మహిళా ప్రతినిధి కూడా లేరు. అల్పసంఖ్యాక వర్గాలైన ముస్లిం, క్రిష్టియన్, సిక్కుల నుంచి ఒక్క ప్రతినిధిని కూడా కమిటీలో భాగస్వాములను చేయలేదు.

పాలకవర్గం వివక్షతోకూడిన ఒకే దేశం, ఒకే సంస్కృతి, ఒకే మతం అనే విభజన ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తూ, భారతదేశం బహుళత్వాన్ని, భిన్నత్వాన్ని విస్మరిస్తున్నదని ఆరోపిస్తున్నారు. ప్రముఖ రాజనీతి శాస్త్రవేత్త నీరా ఛందోక్ "రీ రైటింగ్ ప్లూరలిజం" అనే తన రచనలో భారతదేశంలో సాంస్కృతిక వైవిధ్యాన్ని పంచుకున్న విధానాన్ని, ఆకర్షణీయంగా చర్చించారు. ఆమె ఇంకా ఇలా చెప్పారు."ప్రభుత్వ విధానాన్ని బట్టి సంస్కృతి అర్థం ఆధారపడి ఉంటుంది. అసలు కమిటీ ఏర్పడింది భారతీయ సంస్కృతిని అధ్యయనం చేయడానికా? లేక హిందూ సంస్కృతిని అధ్యయనం చేయడానికా? అనేది ప్రశ్న. ఇది సమస్యాత్మకమైన వ్యవహారం. ప్రధానంగా ఆధారాలతో చరిత్రను అధ్యయనం చేయని వ్యక్తుల వల్ల, బోర్డులో అనుభవం ఉన్న చరిత్రకారులు లేకుండా వాస్తవ చరిత్ర రచన సాధ్యపడదు. ఒకేదేశం, ఒకే సంస్కృతి అనేది ఒక అహంకార పూరితమైన భావన. అది నష్టం కలిగే అవకాశమున్న, సాహసంతో కూడిన వ్యవహారం. భిన్నసంస్కృతులు, భిన్నమతాల సమాహారం మన దేశం. మన ప్రజలను అదే విధంగా ఎందుకు ఉంచకూడదు? కమిటీలో ఒక్క మహిళా లేక పోవడం, దక్షిణ భారతదేశం నుంచి మైనారిటీల నుంచి ప్రతినిధులు లేకపోవడం అనేది చర్చించ వలసిన అంశం. లౌకికతత్వమనే భావన మరొకసారి వైఫల్యం చెందినట్టనిపిస్తుంది.

ప్రొఫెసర్ రొమిల్లా థాపర్ మాట్లాడుతూ కమిటీని గురించి ప్రభుత్వం నుంచి గాని లేదా అధికారిక సంస్థ నుంచి గాని ఎలాంటి సమాచారం తనకు లేదని అన్నారు. ప్రసిద్ధ చరిత్ర కారుడు డి.ఎన్. ఝా కూడా తాను వార్తా పత్రికల ద్వారానే తెలుసుకున్నానని, తాను గమనించిన దాన్ని బట్టి "కమిటీలో నియమించబడిన వ్యక్తులు సమతుల్యతను పాటించే వ్యక్తులు కాకపోగా, మితవాద భావనలను, భారతదేశ సనాతన ధర్మాలను ప్రోత్సహించే వ్యక్తులుగా ఉన్నారు. వారు ఉనికిలో లేని 'హిందూ' ఇండియాను కీర్తించడం కోసమే ఉపకరిస్తారు". అని అంటున్నారు. అలీఘర్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన ప్రసిద్ధ చరిత్రకారుడు సయ్యద్ అలీ నదీమ్, కమిటీ కూర్పును గూర్చి ప్రశ్నించాడు. ఆయన మాటల్లోనే క్లుప్తంగా, "ప్రభుత్వం అధ్యయనం కోసం కమిటీ ముందుంచిన తేదీలు తమకు తామే సమస్యాత్మకమైనవి. ఆనాడు మనం మనుగడలో ఉన్నామో లేదో కూడా ఎవరికీ తెలియదు. చరిత్ర కారులకు కూడా స్పష్టత లేని కాలాన్ని గూర్చి వీరు అధ్యయనం చేస్తారట!". అంతే కాక కమిటీలో కొన్ని అనుమానితుల పేర్లున్నాయి. దళిత, ముస్లింలను మినహాయించినా, అర్హత కలిగిన వారు గాని, నిర్వివాదమైన నైపుణ్యం గల వారు గానీ ఈ కమిటీలో లేరు. వారంతా వివాదాస్పదమైన వ్యక్తులే. వారంతా సమతుల్యతలేని ఏకపక్ష జ్ఞానం కల్గినవారే. బి.ఆర్ మణి కావొచ్చు, మరెవరైనా కావొచ్చు వారంతా ప్రత్యేకమైన ఆలోచనా దృక్పథం కలవారే. అందువల్లనే వారు కమిటీలో ఉండగలిగారు. ఒక పక్షాన్ని సమర్థించే వారు తప్ప మరొకటి కాదు. ప్రొఫెసర్ మఖన్ లాల్ కమిటీలో నియమించబడిన కారణాలను ప్రొఫెసర్ రజీవ్ స్పష్టం చేశారు. వాజపాయి ప్రభుత్వంలో, మురళీ మనోహర్ జోషి మానవ వనరుల శాఖామంత్రిగా ఉన్నప్పుడు, ప్రొఫెసర్ మఖన్‌లాల్ చరిత్ర పాఠ్య పుస్తకాలను తిరగరాసే బాధ్యతను స్వీకరించాడు. మైనారిటీలు గానీ, దళితులు గాని కమిటీలో లేరు. ప్రధానంగా పురావస్తు శాస్త్రజ్ఞులు మాత్రమే కమిటీలో ఉన్నారు. ఎవరు చరిత్ర కారులు? వారికి ఉన్న అర్హత ఏమిటి? ప్రొఫెసర్ మఖన్ లాల్ విషయానికి వచ్చేసరికి, జోషీ మంత్రిగా ఉన్న సమయంలో యన్.సి.ఈ.ఆర్.టి పాఠ్య పుస్తకాలను తిరిగి రాయడంలో పేర్కొనదగినవాడు. అంతకంటే అతనిని గూర్చి చెప్పుకో దగినదేమీ లేదు.

అనేక మంది విద్యావేత్తల అభిప్రాయంలో, తమ పార్టీ భావజాలాన్ని ముందుకు తీసుకు పోవడానికే, ఈ కమిటీని ఏర్పాటు చేసారనే భావన ఉంది. పార్టీ విభేదాలతో సంబంధం లేకుండా పార్లమెంటు సభ్యులు తమ అభ్యంతరాన్ని తెలియజేస్తూ, కమిటీని రద్దు చేయవలసినదిగా రాష్ట్రపతిని కోరారు. మీడియా సమాచారం ప్రకారంగా 32మంది పార్ల మెంటు సభ్యులు రాష్ట్రపతి రామనాథ్‌కోవింద్‌కు లేఖ రాస్తూ, ప్రభుత్వంచే నియమించబడిన నిపుణుల కమిటీని రద్దు చేసేందుకు జోక్యం చేసుకోవాలని కోరారు. భారతదేశ సాంస్కృతిక చరిత్రను అధ్యయనం చేయడంలో, దేశ సామాజిక వైవిధ్యాన్ని కమిటీ సభ్యులు ప్రతిబింబించడం లేదని తెలియజేశారు. సంతకాలు చేసినవారిలో కె.పి.చిదంబరం, కనిమొలి, ఎ.యమ్ అరీఫ్, యం.ఎస్. జ్యోతిమణి , సుమతి ఉన్నారు. వీరు తమ వినతి పత్రంలో '16 మంది అధ్యయన బృందంలో భారత దేశ సామాజిక వైవిధ్యం ప్రతిబింబించడం లేదని రాష్ట్రపతికి తెలియజేశారు. దక్షిణ భారతీయులు గాని, ఈశాన్య భారతం దేశం నుంచి, మైనారిటీలు, దళితులు, మహిళల నుంచి ప్రాధినిధ్యం లేదని తెలియజేశారు.

దాదాపు పైన పేర్కొన్న కమిటీలో ఉన్న మెజారిటీ సభ్యులు నిర్ధిష్ట మైన సామాజిక బృందాలకు చెందిన వారుగా ఉన్నారు. భారతీయ సమాజంలోని కులాధిపత్య వర్గాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించారని లేఖలో పేర్కొన్నారు. కమిటీలో దక్షిణ భారతదేశానికి చెందిన పరిశోధకులు లేరు. కేంద్ర ప్రభుత్వం గుర్తించబడిన ఘనమైన చరిత్ర గల ప్రాచీన తమిళ భాషకు సంబంధించిన పరిశోధకులకు కూడా కమిటీలో స్థానం లేదు. జామియా మిలియా ఇస్లామియాకు చెందిన ప్రసిద్ధ చరిత్రకారుడు రిజ్వాన్ క్వైసర్ కమిటీలను ఏర్పాటు చేయడమనేది తమకనుకూలమైన తమ నియోజకవర్గాలను సంతోషంగా ఉంచడానికి తప్ప మరొకటి కాదన్నారు. ఇది పాత ఆటను కొనసాగించడమే అన్నారు. రఖిగర్హి (హర్యానా రాష్ట్రంలోని హిస్సార్‌లో) లో వెలువడిన తాజా ఫలితాలకు, భిన్నమైన వివరణలు ఇవ్వడానికి సిద్ధ పడుతున్నారు. ఇదేకాక అనేక విషయాల్లో కూడా వివిధ రకాలైన వివరణలు చేయ డానికి ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు అక్బర్ గూర్చి, తాజ్‌మహల్ గురించి కూడా ఇలాంటి వ్యాఖ్యానాలే చేస్తున్నారు. ఇలాంటి చరిత్ర ప్రజల్లో ఎలాంటి నమ్మకాన్ని కలిగించదు. అలాంటి కమిటీ నివేదిక చరిత్రకారుల పరిశీలనకు నిలబడదు. చరిత్రకు సంబంధించి కూడా తాము ఎంతో తీవ్రంగా కృషి చేస్తున్నామని, నమ్మించడానికి, ప్రభుత్వం తమ వారికి చెప్పడానికి చేసే ప్రజా సంబంధాల వ్యవహారం మాత్రమే. మీరు అనుసరించడానికి ఆసక్తి గల అంశాలు రాబోతున్నాయని చెప్పడమే.

కమిటీకి ఎలాంటి నిజాయితీతో కూడిన భావాలు లేవని తాను భావిస్తున్నానని చెప్పారు. వారు వాస్తవంగా ముఖ్యమైనదని భావిస్తే ఒక చరిత్రకారుని నియమించి ఉండి ఉండేవారు. వారు వాస్తవ దృష్టితో ఆలోచిస్తే తమ జీవితాలను చరిత్ర పరిశోధన కోసం త్యాగం చేసిన వారిని కమిటీలో నియమించి ఉండి ఉండే వారు. కాని, ప్రభుత్వం ప్రతి విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నది. కరోనా మహమ్మారి దేశాన్ని పీడిస్తున్న నేపథ్యంలో కమిటీని ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో నివేదిక వచ్చినప్పుడు ప్రజలు ఆశ్చర్యపోతారు. ఈ ప్రభుత్వం కరోనా మహమ్మారిని గురించి గాని, ప్రజల బాధల పట్ల గానీ లాంటి ఆందోళన చెందడం లేదని భావిస్తారు. వారిని వారు సంతృప్తి పరుచుకోవడం తప్ప ఎవరినీ సంతృప్తి పర్చరు.

# సరైన ప్రణాళిక అవసరం



కరోనా మహమ్మారి వల్ల అనేక మంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయం కోల్పోయి అవస్థలు పడుతున్నారు. ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలు అనేకం. అయితే సరైన ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తే ఇలాంటి ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడు తట్టుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు వైద్య ఖర్చులు, కిరాణా సామగ్రి ధరలు పెరుగుతాయి. గృహోపకరణాలు, రోజువారీ అవసరాల కొనుగోళ్లు భారీగా పెరుగుతాయి. జీతాల తగ్గింపులకు ఇవి కూడా తోడైతే మరిన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. కరోనా మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి 43శాతం మంది భారతీయుల ఆదాయం తగ్గిందని నిపుణులు చెబుతున్నారు. అందుకే జీతాల్లో కోతలు, అధిక ఖర్చులు వంటి వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా మంచి ఫైనాన్షియల్ ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే తెలుసుకుందాం... నెలకొన్న అనిశ్చిత పరిస్థి తులు వ్యక్తుల ఆర్థిక సర్దుబాటుపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వచ్చే మార్పుల వల్ల కాస్ట్ ఆఫ్ లివింగ్, ఇతర ఖర్చులు పెరుగుతున్నాయి. ఇలాంటి సంక్షోభాలు ఎదురై నప్పుడు మంచి ఆర్థిక ప్రణాళిక (ఫైనాన్షియల్ ప్లానింగ్) సవాళ్లను అధిగమించడానికి తోడ్పడుతుంది. మహమ్మారి వంటి సంఘటనలు చెప్పి రావు. అందుకే అన్ని రకాల అనిశ్చితులను తట్టుకునేలా ముందు నుంచి ఫైనాన్షియల్ ప్లానింగ్ ఉండాలి. ఆదాయం (క్యాష్ ఇన్ ఫ్లో) ఎంత వస్తోంది, దాంట్లో ఖర్చు(క్యాష్ అవుట్ ఫ్లో)లకు ఎంత పోతోందనే విషయాలపై దృష్టి సారించాలి. ఆర్థిక భద్రతను (ఫైనాన్షియల్ సెక్యూరిటీ) సాధించడానికి ఖర్చులను వివిధ భాగాలుగా విభజించు కోవాలి. ఒక్కో విభాగానికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయించాలి. కిరాణా, యుటిలిటీ బిల్లులు, చదువుల ఫీజులు, లోన్లు, క్రెడిట్ కార్డ్ బిల్లులు, ఇఎంఐలు వంటి ముఖ్యమైన, అవసరమైన ఖర్చులపై దృష్టి పెట్టాలి. ఖర్చులను పెంచే షాపింగ్, ఇతర అనవసర వ్యయాలను తగ్గించాలి. క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపర్చుకోవాలంటే అన్ని బకాయిలను (నెలవారీ ప్రాతిపదికన) చెల్లించాల్సిందే. క్రెడిట్ కార్డ్ బిల్లులను క్రమశిక్షణతో, సకాలంలో తిరిగి చెల్లిస్తే మంచి రీపేమెంట్ హిస్టరీ నమోదవుతుంది. అనుకోని అవసరాలకు పెద్దమొత్తంలో డబ్బు అవసర మైనప్పుడు ఎక్కువ మొత్తంలో లోన్ తీసుకోవడానికి ఇవన్నీ సహాయపడతాయి. ఒకవేళ మీరు ఇఎంఐ మారటోరియం ఆప్షన్‌ను ఎంచుకుంటే, మారటోరియం తరువాత తప్పకుండా చెల్లింపులు చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి. లోన్ రీపేమెంట్‌పై కస్టమర్లు ఎంచుకునే మారటోరియం ఆప్షన్ నేరుగా క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేయదని రిజర్వు బ్యాంకు మార్గ దర్శకాలు చెబుతు న్నాయి.

కానీ క్రెడిట్ స్కోరును ఇలాంటి వివిధ అంశాల ఆధారంగానే నిర్ణయి స్తారు. మారటోరియంతో పాటు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు వినియోగదారులకు లోన్ రీకన్‌స్ట్రక్షన్ సదుపాయాన్ని కల్పించేందుకు కూడా ఆర్‌బీఐ అనుమతించింది. కస్టమర్ల ఆర్థిక క్రమశిక్షణను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే బ్యాంకులు ఇలాంటి సేవలందిస్తాయి. ప్రస్తుతం పరిస్థితులు మెరుగుపడిన తర్వాత వైద్య ఖర్చుల కోసం లిక్విడిటీ(ద్రవ్యత)ని కొనసాగించేలా ప్రణాళిక వేసుకోండి. ఊహించని ఖర్చులకు పరిష్కారంగా కొంత డబ్బును కేటాయించండి. డిజిటల్ లావాదేవీలకు ప్రాధాన్యత ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో పాయింట్ ఆఫ్ సేల్ (?ఉ?) డివైజ్‌లు పనిచేయక పోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో చేతిలో ఉన్న నగదుతోనే చెల్లింపులు చేయాలి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిసారీ క్రెడిట్ కార్డులపై ఆధారపడకుండా మీ అకౌంట్‌లో తగినంత డబ్బు ఉండేలా చూసుకోవాలి. చెల్లింపుల కోసం డిజిటల్ లావాదేవీలను ఎంచుకునే వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో పాటూ ఆన్‌లైన్ మోసాలు కూడా పెరుగు తున్నాయి. వీటిపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. బ్యాంకు అకౌం ట్లకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదు. ఓటీపీలు, క్రెడిట్, డెబిట్ కార్డ్ సీవీవీ నంబర్లు, నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు. బ్యాంక్ ఖాతాల్లోకి లాగిన్ అవ్వడానికి లేదా ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించడానికి పబ్లిక్ వై ఫై సదుపాయాన్ని ఉపయోగించకూడదు. మొబైల్ ఫోన్‌లలో పాస్‌వర్డ్‌లు, ఇతర రహస్య సమాచారాన్ని సేవ్ చేసుకోవద్దు. వీటిని మోసగాళ్లు సులభంగా యాక్సెస్ చేసే అవకాశం ఉంది. ఫోన్‌లో థెఫ్ట్ డిటెక్షన్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోండి. ఈ జాగ్రత్తలతో పాటు మీ క్రెడిట్ రిపోర్ట్, బ్యాంక్ స్టేట్మెంట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి. ఏదైనా అసాధారణమైన, అనుమానాస్పద లావాదేవీలను గుర్తిస్తే, వెంటనే బ్యాంకులకు ఆ విషయాన్ని తెలియజేయండి. లోన్‌లు ఆర్థిక భారాన్ని పెంచుతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో మీకు ఎదురయ్యే అవసరాలకు లోన్లపై ఆధారపడకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకు సొంతంగా కొంత డబ్బును కేటాయించండి. ఇప్పటి నుంచే పొదుపు చేయడం మొదలు పెట్టండి. ఆరోగ్య అత్యవసర పరిస్థితుల కోసం కొంత డబ్బు ఎప్పుడూ ప్రత్యేకంగా ఉండేలా చూసుకోవాలి. క్లిష్ట సమయాల్లో ఆదుకోవడానికి కనీసం మూడు నెలల జీతానికి సమానమైన మొత్తాన్ని ప్రత్యేకంగా సేవింగ్స్ అకౌంట్‌లో ఉంచుకోవాలి. రికరింగ్ డిపాజిట్లు, లాక్-ఇన్ వ్యవధి లేని ఇన్వెస్ట్‌మెంట్లను ఎంచుకుంటే పొదుపులతో ఎక్కువ ప్రతిఫలం ఉంటుంది.

# ఆ నీటితో చేసే స్నానం ఎన్నో ప్రయోజనాలకు కారణం



వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల కలిగే ఫలితాలపై పరిశోధనలు చేసిన పరిశోధకులు కొన్ని ఆసక్తికర విషయాలు తెలిపారు. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరానికి కొంతమేర వ్యాయామం చేసిన ఫలితం కలుగుతుందని పేర్కొన్నారు. వ్యాయామం చేయడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది. వేడి నీటితో స్నానం చేయడం వల్ల కూడా శరీరంలో అలాంటి ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. వారి పరిశోధనలో భాగంగా పరిశోధకులు 2,300 మంది మధ్య వయసు వ్యక్తులను 20 ఏళ్లు గమనించారు. వారిలో వారానికి ఒకసారి ఆవిరి లేదా వేడి నీటితో స్నానం చేసిన వారిలో 20 ఏళ్ల కాలంలో నగం మంది మృతి చెందినట్లు తెలుసుకున్నారు. వారంలో రెండు నుంచి మూడు సార్లు ఆవిరి స్నానం చేసినవారిలో 38 శాతం మంది చనిపోయారు. నిత్యం వేడి నీటితో స్నానం చేసే వారిలో గుండెపోటు, ఇతరాత్ర గుండె సమస్యల ముప్పు తగ్గుతున్నట్లు తెలుసుకున్నారు. వేడి నీటి స్నానం వల్ల రక్త సరఫరా పెరగడం, రక్తపోటు తగ్గడం వంటివి జరుగుతున్నాయని, అందువల్లే గుండె సమస్యలు తగ్గాయని తెలిపారు. వేడి నీటి స్నానం గురించి ఫాల్కనర్ మరో పరిశోధన నిర్వహించారు. ఇందులో పాల్గొన్న అభ్యర్థుల్లో రక్తంలో చక్కెర స్థాయిలు, శరీరంలోని అంతర్భాగాల్లో ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఏర్పాట్లు చేశారు. అధ్యయనం మొదటి దశలో అభ్యర్థులు 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న వేడి నీటిలో కొలనులో గంట సేపు స్నానం చేశారు. రెండో దశలో వీరందరితో గంటపాటు సైకిల్ తొక్కించారు. ఈ రెండు దశల్లో వారి శరీరాల్లో కలిగిన మార్పులను గమనించారు. వేడినీటి స్నానం చేసినవారిలో 140 క్యాలరీలు కరిగినట్లు గుర్తించారు. గంట సేపు సైకిల్ తొక్కినవారిలో సుమారు 630 క్యాలరీలు కరిగినట్లు తెలుసుకున్నారు. సైకిలింగ్‌తో పోల్చితే వేడి నీటి స్నానం వల్ల కరిగిన క్యాలరీలు తక్కువే కావచ్చు. కానీ, కేవలం స్నానంతోనే 100 పైగా క్యాలరీ తగ్గడం నిజంగా ఆశ్చర్యకరమే కదూ. అధ్యయనంలో పేర్కొన్న అంశాలనే ఈ కథనంలో వివరించామని గమనించగలరు. వేడి నీటి స్నానం వల్ల మీకేమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే తప్పకుండా వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని మనవి. ఈ కథనం వైద్యానికి ప్రత్యామ్నయం కాదు.

# జామకాయ తినటం వలన ఎన్ని ప్రయోజనాలో చూడండి...

ఇండియా హెరాల్డ్ అందిస్తున్న ఈ ఆర్టికల్ చదవండి. చలి కాలంలో జామ కాయలు లేదా జామ పండ్లను తినడం ద్వారా జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. జలుబుతో బాధపడేవారు జామ తినొద్దని చాలామంది చెబుతుంటారు, కానీ అది నిజం కాదు. ఎందుకంటే.. జామ కాయలో జలుబును తగ్గించే లక్షణాలున్నాయని పరిశోధకులు తెలుపుతున్నారు. తీవ్రమైన జలుబుతో బాధపడేవారు ఒక పెద్దసైజు జామకాయను తీసుకుని.. అందులో గింజలు తీసేసి తినాలి. ఆ తర్వాత గ్లాసు నీళ్లు తాగితే ఔషదంలా పనిచేసి గొంతులోనూ, ఊపిరితిత్తుల్లోని కఫాన్ని తగ్గిస్తుంది. ఫలితంగా జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. జామకాయలో ఉండే బి3, బి6 విటమిన్లు మెదడుకు రక్త సరఫరాను పెంచి, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయట. జామ నుంచి లభించే పీచు డయాబెటీస్ వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారంగా పనిచేస్తుందట. జామను ఎక్కువగా తినేవారి చర్మం ఎలాంటి మచ్చలు, ముడుతలు లేకుండా మెరుస్తూ.. ఉంటుందట. తలనొప్పి, మైగ్రేన్ సమస్యలతో బాధపడేవాళ్లు పచ్చిజామకాయను ముద్దలా చేసుకుని.. రోజులో మూడు నాలుగుసార్లు నుదుటి మీద పెట్టుకుంటే నొప్పి తగ్గుతుంది. ఆర్థరైటిస్ సమస్యతో బాధపడేవారు జామ ఆకులను ముద్దగా నూరి... నొప్పి ఉన్నచోట పెడితే ఉపశమనం లభిస్తుందట. గుండె సంబంధ సమస్యలతో బాధపడేవారు గింజలు తీసిన జామకాయ ముక్కలకు పంచదార కలిపి, వాటిని మెత్తగా ఉడికించి రోజుకు రెండుసార్లు తీసుకుంటే మంచిదట. దీనివల్ల గుండె పనితీరు మెరుగుపడుతోంది. అయితే, డయాబెటీస్ (మధుమేహం) రోగులు మాత్రం ఇలా చేయొద్దు. జామ ఆకు రసాన్ని వెన్నెముక మీద రాస్తే... మూర్ఛవ్యాధి సమస్య ఉన్నవారికి ఉపశమనం లభిస్తుంది. జామలో ఉంటే కాపర్, థైరాయిడ్ సమస్యలకు మంచి పరిష్కారంగా పనిచేస్తోందట.

# దోసకాయ, సొరకాయలతో ఈ రోగాలు దగ్గరికీ కూడా రావు



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అందుకే ఎన్ని అటంకాలు వచ్చినా.మన ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. మనం ఆరోగ్యం బాగుంటే ఏదైనా చేయగలం. ఇవాళ కొన్ని ఆరోగ్య చిట్కాలు చూద్దాం. దోసకాయలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. మలబద్ధకం లేకుండా విరేచనము సాఫీగా అవాలంటే దోసకాయను తరుచు భుజించాలి. దోసగింజలను ఎండబెట్టి తింటుంటే చాలా మంచిది. ముఖ సౌందర్యానికి, చర్మ రక్షణకు, ముఖం కాంతివంతంగా వుండేందుకు దోసకాయలను చిన్నబద్దలుగా కోసి ముఖానికి, చర్మానికి రుద్దుకోవాలి. సొరకాయ జలుబు చేస్తుందని చాలమంది తినరు. కాని అది వట్టి అపోహ మాత్రమే. ఇది జలుబుతో పాటు, కఫాన్ని కూడా తగ్గిస్తుంది. సొరకాయలో బాగా చలువ చేసే గుణం కలదు. కడుపులో మంటని అతి దాహాన్ని సొరకాయ తగ్గిస్తుంది. అరికాళ్ళు పగిలినచోట సొరకాయగుజ్జును రాసి మృదువుగా మర్దనం చేస్తే ఉపశమనం కలుగుతుంది. సొరకాయ ముక్కలను తింటే దగ్గు రాకుండా, కఫం లేకుండా చేస్తుంది. సొరకాయ గర్భస్రావాన్ని కలిగించే గుణం కలది కాబట్టి దీన్ని గర్భిణిలు తినకుండా వుండటం మంచిది.

# రాష్ట్రానికి వెన్నెముక రైతు... నేడు రైతుల కంట కన్నీరు

**అభివృద్ధికి భూములు ఇవ్వటమే వారు చేసిన నేరమా**

**దళితులపై ఎస్సీ, అట్రాసిటీ కేసులు నమోదు చేయడం సరికాదు : చందోలు పృద్విలత**



బాపట్ల (ప్రజాపాలన) :- రాష్ట్ర అభివృద్ధికి భూములు ఇచ్చిన రైతులపై కేసులు నమోదు చేసి వారి పై దాడులు చేయటం సరికాదని పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చందోలు పృద్విలత పేరుకొన్నారు. సోమవారం స్థానిక వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశానికీ వెన్నెముక రైతు అని అలాంటి అన్నదాతను గుర్తించిన రోజునే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. దళితులపై అట్రాసిటి కేసులు నమోదు చేయటం సరికాదన్నారు. పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి వల్లం నరోజని మాట్లాడుతూ మహిళలకు గౌరవం ఇవ్వవలసిన ప్రభుత్వం నేడు మహిళల మీదనే దాడులు జరుగుతుంటే చుస్తువూరు కుంటున్నారన్నారు.

ప్రజలందరు ఈ విషయాన్ని గమనిస్తున్నారని రాబొవురోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రంలో మద్దిబోయిన వెంకట రత్నం, దుంపల నాగమల్లేశ్వరి, కట్ట సుజాత,డి సౌజనన్యా, వేమవరపు సుజాత, దండమూడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లు వై జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం




నకరికల్లు (ప్రజాపాలన) : నకరికల్లు మండలం వై జంక్షన్ వద్ద బైకును లారీ ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతురాలు నాదెండ్ల మండలం అవిశాయపాలెంకి చెందిన కోమటినేని అనసూర్య (65 )గా గుర్తించారు. క్షతగాత్రుడు ఆమె భర్తగా గుర్తించారు. ఈ ఘటన జరిగిన సమయంలో అటుగా వెళ్తున్న నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తక్షణమే స్పందించి వారి వద్దకు వెళ్ళి సహాయమందించగా అనసూర్య అను ఆమె అప్పటికే ఘటనా స్థలంలో నే మరణించగా క్షతగాత్రునికి ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు అంబులెన్స్ ద్వారా తరలించారు. "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుసులోయ్, సొంత లాభం కొంత మానుకో, పొరుగువారికి తోడుపడవోయ్" అన్న గురజాడ వారి వాక్యాలను తు. చ.తప్పకుండా పాటిస్తూ సొంత లాభం కొంత కాదు అంతా మానుకుని ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు గతంలో కూడా పలుమార్లు ఇదే విదంగా ప్రమాద ఘటనా స్థలాల్లో తక్షణ సహాయం అందించి "మానవ సేవయే -మాధవ సేవ" అని తలంచి తన దాతృత్వాన్ని చాటుతున్నారు.



# సోమవారం నుండి నరసరావుపేట నుండి హైదరాబాద్‌కు బస్ సర్వీసులు ప్రారంభం

**నరసరావుపేట డిపో మేనేజర్ అబ్దుల్ సలామ్**







నరసరావుపేట (ప్రజాపాలన) : నరసరావుపేట పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలకు శుభవార్త. సోమవారం నుండి నరసరావుపేట డిపో నుండి హైదరాబాద్‌కు బస్ సర్వీసులు ప్రారంభిస్తున్నామని నరసరావుపేట డిపో మేనేజర్ అబ్దుల్ సలామ్ తెలిపారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనవి చేయుచున్నాము డిపో మేనేజర్ ఎస్ కె అబ్దుల్ సలామ్ తెలిపారు.

# ముఖ్యమంత్రి బహుజనులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలుపై మౌనం విడాలి

**ఆంధ్ర బహుజన ప్రజావేదిక**



దర్శి (ప్రజాపాలన) : ప్రకాశం జిల్లా, దర్శిలో స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన నాయకుల ఆధ్వర్యంలో కె.మార్క్ అధ్యక్షతన నిర్వహించిన "ప్రెస్ మీట్" కు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు మాట్లాడుతూ రాష్ట్రంలో 17నెలల వైసీపీ పాలనలో బహుజనులపై దాడులు, దౌర్జన్యాలు, అణచివేతలు, అవమానాలు నిత్యము జరుగుతున్నాయి. అలాగే బహుజన అడబిడ్డలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటి అన్నింటిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మౌనం వహించడం దురదృష్టకరం. మౌనం వీడి అటువంటి దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలని డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే గత టీడీపీ పాలనలో రోజుకు 2లేదా3చోట్ల బహుజనులపై దాడులు జరుగుతుండేవి. అందుకే టీడీపీని 23సీట్లకు పరిమితం చేసి, వైసీపీకి 151 సీట్లు ఇచ్చి తిరుగులేని అధికారాన్ని కట్టబెడితే, రాష్ట్రంలో రోజుకు అంతకు రెటింపు స్థాయిలో 5లేక6 చోట్ల దాడులు జరుగుతున్నాయి. బాధాకరమైన అంశమేమంటే 80శాతం ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ రెడ్డి సామాజిక వర్గమే చేస్తున్నది. మిగతా 20శాతం వైసీపీ పేరు చెప్పి చేస్తున్నారు. ఇందుకు తమకు అధికారం ఉందనే అహంకారమే.దీనికి ప్రధాన కారణం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఖండఖావరం పట్టి వైసీపీకి ఓట్లు వేయడమే.కాని ఈ 17నెలల కాలంలో ఏ అగ్రకులపోలు ఇంత వరకు దాడులకు గురికాలేదు.దీనిని బహుజనులు అందరూ గమనించాలి. ముఖ్యంగా ఇటీవల 27.10.2020న అనంతపురం జిల్లా, శింగణమల నియోజకవర్గంలో బుక్కరాయసముద్రం(మం) వెంకటాపురం నందు దళితులైన రాజశేఖర్, కుల్లాయప్ప, ఇంద్రా అనే ముగ్గురిపై అదే గ్రామానికి చెందిన ప్రసాద్ రెడ్డి, రఘునాథరెడ్డి, రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి,నారాయణరెడ్డి,విగ్నేశ్వర్ రెడ్డిలు అధికారం ఉందనే అహంకారంతో దాడి చేయడం జరిగింది. గుంటూరు జిల్లా, నిజాంపట్నం(మం), పసుమర్తివారిపాలెం గ్రామ నివాసి అయిన దళిత పసుమర్తి రాంబాబు అలియాస్ రాజరత్నంపై అదే గ్రామానికి చెందిన కొక్కిలగడ్డ శ్రీనివాసరావు అత్యంత కిరాతకంగా చంపాలనే ఉద్దేశంతో దాదాపు 12రోజుల క్రితం రోకలి బండతో దాడి చేయడం జరిగింది. కాని ఇంత వరకు నిందితున్ని అరెస్టు చేయలేదు. 12.9.2020 శనివారం సాయంత్రం గుంటూరు జిల్లా, వినుకొండ మండలం, నగరాయపాలెంలో ఎస్సీ కాలనీకి చెందిన పెద్దేటి బాబు అనే దళిత యువకుడు దారికి అడ్డుగా ఉన్న ట్రాక్టర్ ను పక్కకు తీయాలని కోరితే అందుకు ఆగ్రహించిన వైసీపీ నాయకులు మాలపాటి గోవిందురెడ్డి,బాలిరెడ్డి మరి కొందరితో కలసి "మాకే ఎదురు చెబుతారా...?", "మమ్మల్నే ప్రశ్నిస్తావా" అంటూ పెద్దేటి బాబుపై దాడిచేస్తుంటే పెద్దేటి రత్నమ్మ అడ్డు వచ్చినందుకు ఆమెపై కూడా దాడి చేయడం జరిగింది. ఇదే గుంటూరు జిల్లా, నకిరికల్లు మండలం, శివాపురం తాండాకు చెందిన గిరిజన మహిళ రమావత్ మంత్రుబాయి తన అప్పు కట్టలేదని వైసీపీ నేత శ్రీనివాసరెడ్డి ట్రాక్టర్ తో తొక్కించి చంపడం జరిగింది. మరొక్కటి ఇదే గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, మున్నంగి గ్రామ నివాసి బీసీ వర్గానికి చెందిన ఈడిగ శొంఠి సాంబశివరావు తన భార్యను సభ్యసమాజం తల దించుకొనే విధంగా అసభ్యంగా దూషించిన,అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వంగా రమేష్ రెడ్డిని, కొమ్మారెడ్డి సందీప్ రెడ్డిని నిలదిస్తే "ఏందిరా నీదేమైనా గొప్ప కులమా!మావాడి ఎదురుగా కూర్చొని గోడవపడతావా?", "అంత ధైర్యం ఎక్కడి నుంచొచ్చిందిరా!నీ పెళ్లాన్ని తిట్టాడంటున్నావ్.. అన్నంత మాత్రానా చేసేసినట్టేనా? మాట వరసకు అంటే నువ్వు నోరెత్తుతావా?" అంటూ ఊరి మధ్య నుండి దౌర్జన్యంగా ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని తన తోట దగ్గరకు తీసుకుపోయి కర్రతో కొట్టి లుంగీ కూడా లేకుండా అర్ధనగ్నంగా నేల మీద కూర్చో బెట్టడం జరిగింది. మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ గార్ని,నేను బాతురూమ్ కు వెళ్ళినప్పుడు వైసీపీ కార్యకర్తలు నా ఫోటోలు తీస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన దళిత డాక్టర్ అనితారాణి గార్ని పిచ్చివాళ్లను చేయడం, గుంటూరు జిల్లా, నరసరావుపేటలో కరోనాపై జరిగిన సమీక్షా సమావేశంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా కేసుల పెరుగుదలకు మమ్మల్ని నిందించడం ఏంటి అని ప్రశ్నించిన నాదేండ్ల వైద్యాధికారి గిరిజన సోమ్ లానాయక్ గారిని చులకన చేసి మాట్లాడటమే కాకుండా అరెస్టు చేయడం, 11.9.2020న గుంటూరు జిల్లా, గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో అగ్రవర్ణ రౌడీ పెత్తందారుల ప్రమేయం వలన క్వారీ,వడ్డెర్ల మధ్య ఘర్షణ జరిగి కత్తిపోట్లుకు గురై తీవ్రంగా గాయపడ్డ నల్లబోయిన బాబు అలియాస్ నీలకంఠం(26), బండారు శ్రీనివాసరావు(33), తిరుమలశెట్టి పెద్దిరాజు(33),తిరుపతి గోపీ గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. బాధిత కుటుంబ సభ్యులు దాచేపల్లి పోలీసు స్టేషన్లో ముద్దాయిలపై ఫిర్యాదు చేసినా అరెస్టు చేయలేదు. 12.9.2020న తీవ్రంగా గాయపడిన నల్లబోయిన బాబు అలియాస్ నీలకంఠం ఆసుపత్రిలో కన్నుమూశారు. బాధిత కుటుంబసభ్యులు, కొంత మంది బీసీ సంఘం నాయకులు ముద్దాయులను అరెస్టు చేయాలని ఆందోళన చేస్తే, అరెస్టు చేయాల్సిన ముద్దాయిలను వదిలి ఆందోళనకారులను అరెస్టు చేయడం, కడపజిల్లా, రాయచోటి నియోజకవర్గం పరిధిలోని చిన్నమండెం మండలం, దిగువఒట్టివీడు గ్రామం,మంచింటివారిపల్లి(మాదిగ వాడ)కి చెందిన దళిత నక్కా ఆంజనేయులు కుడికాలును,అదే మండలానికి చెందిన చాకిబండ గ్రామం,రెడ్డివారిపల్లి(ఎగువపల్లి) రాజారెడ్డి, బ్రహ్మానందరెడ్డి ట్రాక్టర్ తో ఇరగగొట్టడం జరిగింది. ఇదే కడపజిల్లా, బ్రహ్మంగారి మఠం మండలం, దిరసవంచ గ్రామ సచివాలయ సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా పెద్దిరాజుపల్లె గ్రామ వాలంటీర్ పై రామచంద్రాపురం గ్రామానికి చెందిన చింతాకు సుబ్బారెడ్డి తమ అనుచరులతో దాడికి తెగబడ్డారు. 13.9.2020న బాధిత వాలంటీర్ గంగయ్యాయాదవ్ పోలీసు స్టేషన్ కి వెళ్లి కేసు పెట్టారని, 14.9.2020న అతను సచివాలయంకు వెళ్ళగా ఏమిరా మేము వైసీపీ నాయకులం మామీదే కేసు పెడతావా, ఇలాంటివి వంద పెట్టినా మాకు ఏమీ కావు అంటూ అతనిపై దాడిచేసి కొట్టి బట్టలు చించి వేయటం. అనంతపురం జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం, మీసాలవాండ్లపల్లిలో వడ్డె దేరంగుల శివయ్యపై రెడ్డిగారు దాడిచేయడం జరిగింది.ఇదే మండలంలో పెమనకుంట్లపల్లి తాండ వైసీపీకి చెందిన రవినాయక్ పై వైసీపీ నాయకులు దాడిచేయడం జరిగింది. తాడిపత్రి నియోజకవర్గంలో దళిత గ్రామ వాలంటీర్ పై రెడ్డిగారు బూతులుతో కూడిన దౌర్జన్యకరమైన అజమాయిషీ చేయడం జరిగింది. కర్నూలు జిల్లా, నంద్యాలలో బోయ కులానికి చెందిన న్యాయవాదిపై రెడ్డి న్యాయవాది దాడి చేయడం జరిగింది. ఇదే కర్నూలు జిల్లా, ఆదోని,మండిగిరి గ్రామ సచివాలయం ఉద్యోగిపై వైసీపీ నేత కల్లుపోతుల సురేష్ చెంప చెల్లుమనిపించి, ఫర్నిచర్ ను ధ్వంసం చేసి, సాక్షాత్తు మహిళా ఉద్యోగినుల ముందే అమ్మానా బూతులు తిట్టి వీరంగం చేయడం జరిగింది. రాజమండ్రిలో ఒక దళిత బాలికను 10రోజుల పాటు మత్తు మందులు ఇచ్చి అత్యాచారం జరిపి ఏకంగా పోలీసు స్టేషన్ ముందు రాజ(వైసీపీ ఎమ్మెల్యే) సోదరుడు గణేష్ తన అనుచరులతో కలిసి బాధితురాలి తల్లిని చుట్టూ ముట్టి తమకి అనుకూలంగా వాంగ్మూలం తీసుకొనే ప్రయత్నం. భర్త వెంటిలేటర్ పై ఉన్నాడు, భార్య స్పృహకోల్పోయే పరిస్థితుల్లో వీడియో రికార్డు కోసం ప్రయత్నం, ఆసుపత్రిలో అంత పోలీసుల సమక్షంలోనే జరగడం. తూర్పుగోదావరి జిల్లా, అనపర్తిలో చేనేత వర్గానికి చెందిన 9ఏళ్ల మైనర్ బాలికను, అదే ప్రాంతానికి చెందిన కిరాణా షాపు యజమాని 60ఏళ్లు పైబడిన టి.సత్యనారాయణరెడ్డి అనే అగ్రవర్ణ నీచుడు లేస్ ప్యాకెట్ కొనుక్కోవడానికి షాపుకు వచ్చిన ఆ బాలికపై అత్యాచారం చేయడం జరిగింది. ప్రకాశం జిల్లా, కారంచేడు మండలం, స్వర్ణ గ్రామం నందు రజక కులానికి చెందిన 7ఏళ్ల మైనర్ బాలికపై, అదే గ్రామానికి చెందిన దాదాపు 48ఏళ్ళు పైబడిన శ్రీనివాసులు అనే దుర్మార్గుడు అత్యాచారం చేయడం జరిగింది. చిత్తూరు జిల్లా, ఐరాల(మం),చింతలచేను ప్రాంతానికి చెందిన యువతి తిరుపతిలో ఉండే ఫాస్టర్ దేవసహాయంకు చెందిన "రెయిన్ బో క్లినిక్ ప్రోడక్ట్" కంపెనీలో 4.9.2020న పనికి చేరింది. 3.10.2020న దేవసహాయం తన కారులో యువతి ఇంటికి వచ్చి సరుకు డెలివరీ ఇవ్వాలని కారులో ఎక్కించుకొని రేణిగుంట రోడ్డులోని తుకివాకం గ్రామ సమీపంలో ఎవరూ లేని ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. యువతి తోపాటు కుటుంబ సభ్యులు దిశ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే, పోలీసులు కేసు నమోదు చేయలేదు. పైగా మీరు వారితో పోరాటం చేయలేరని, మీ అమ్మాయిని వేరే పని చూసుకోమని సలహా కూడా ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లాలో వరప్రసాద్ అనే దళిత యువకుడు వైసీపీ నేతల అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లకు అడ్డువచ్చాడని వైసీపీ నాయకుల జోక్యంతో సీతానగరం పోలీసులు మక్కెలు ఇరగగొట్టి శిరోముండనం చేయించడం జరిగింది. ఈ ఘటనకు బాద్యులైన వైసీపీ నేతలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడంతో విశాఖపట్నం జిల్లా పెందుర్తిలో నూతననాయుడు అనే అతని ఇంట్లో పనిచేస్తున్న దళిత యువకుడు కొద్ది రోజులుగా పనికి వెళ్లకుండా ఒకరోజు వెళ్ళితే దొంగతనం చేసినాడనే నెపంతో శిరోముండనం చేయడం జరిగింది. ప్రకాశం జిల్లా, చీరాలలో కిరణ్ కుమార్(24) అనే దళిత యువకుడు మాస్క్ వేసుకోలేదని తల పగల గొట్టి చంపడం జరిగింది. గౌరవ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు దళిత జడ్జి రామకృష్ణ గారిని, దళిత డాక్టర్ సుధాకర్ గారిని "వాడు-వీడు" అని మీడియాలో మాట్లాడటాన్ని చూస్తే వీరికి అంత అహంకారం రావడానికి ప్రధాన కారణం బహుజనులు వైసీపీకి ఓట్లు గంప గుత్తుగా వేయడమే. ఈ విధంగా మనకు తెలిసిన సంఘటనలు అతి కొద్ది సంఖ్యలో మాత్రమే. ఇంకా వెలుగులోనికి రానివి వేలాదిగా ఉన్నాయి. కనుక ముఖ్యమంత్రి గారు ఇట్లాంటి అఘాయిత్యాలకు,సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు, రాష్ట్ర నాయకులు కె.ఆర్.హరిప్రసాద్, కె.మార్క్,వి.వెంకటేశ్వర్లు, జి.ప్రేమకుమార్, ఎ.వెంకటేశ్వర్లు,బి.రంగారావు, ఎం.బ్రహ్మయ్య, జి.పెద్ద వెంకటస్వామి, ఎం.శ్రీనివాసరావు, డి.వెంకటేష్, జి.శ్రీనివాసరావు(లాయర్), జి.శ్రీనివాసులు, చిన్నబ్రహ్మయ్య, హరి,వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మీలాదున్ నబీ సందర్భంగా పేదలకు అన్నదానం




పొన్నూరు (ప్రజాపాలన) : జషన్ ఏ ఈద్ మీలాదున్నబి మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సోమవారం అన్నదానం జరిగింది. పీరానే పీర్ గౌసే అజామ్ దస్తగిర్ అల్ మదథ్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని డఫ్ పేట జెండా చెట్టు వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా 3000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డఫ్ పేట ముస్లిం పెద్దలు, యూత్ పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు చేయూత నందించిన పద్యాల వెంకట ప్రసాద్ ఫ్రెండ్ సర్కిల్



కోడూరు (ప్రజాపాలన) : కోడూరు మండల పరిధిలోని పోటుమీద గ్రామంలో పాశం సీతమ్మ అనే వృద్ధురాలు తన మనుమరాలు వీరు ఇరువురు పూర్తిగా శిధిలావస్థలో ఉన్న పూరిగుడిసెలో నివాసం ఉంటూ అవస్థలు పడుతున్న విషయాన్ని పలువురు పాత్రికేయులు సామాజిక మాధ్యమాలలో తెలియజేయడంతో వారి వివరాలు తెలుసుకున్న పి వి పి వారి మిత్ర బృందం సంయుక్తంగా సోమవారం సాయంత్రం ఆ వృద్ధురాలు కుటుంబానికి 10000 నగదుతో పాటు నిత్యావసర వస్తువుల, బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో బావిశెట్టి వెంకటకొటేశ్వరరావు, మేక వీరబాబు, మేక నాని, బొండాడ మణికంఠ, కోడూరు మండలం చిరంజీవి యువత అధ్యక్షులు యాదాల సాయికిరణ్, నారాయణ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అనుచరులే అమరావతి ఉద్యమకారులు

### రైతుల ముసుగులో ధర్నాలలో రియల్టర్లు : ఎమ్మెల్యే



పొన్నూరు (ప్రజాపాలన) : అమరావతిలో జరుగుతున్న రాజధాని ఉద్యమంలో పాల్గొంటున్న వారు రైతులు కాదని వారంతా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుచరులు, రియల్ ఎస్టేటర్లు మాత్రమే నని పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య స్పష్టం చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు అనుచరులు కోట్లాది రూపాయల పెట్టుబడులతో రైతులను మోసం చేసి అమరావతి లో వేలాది ఎకరాలు భూములను కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం లోకి దిగారని ఇటీవల జరిగిన సర్వేలో బట్టబయలు అయిందన్నారు. ఈ నేపథ్యంలో గ్రాఫిక్స్ తో జనాన్ని మభ్యపెట్టిన చంద్రబాబు లాండ్ పూలింగ్ పేరుతో రైతులను పక్కాగా మోసం చేశారని ఆరోపించారు. తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కాపాడుకోడానికే చంద్రబాబు అనుచరుల బృందం ఒక పథకం ప్రకారమే రైతులు ముసుగులో ధర్నాలు చేస్తున్నారన్నారు. వారంతా వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన వారన్నారు. అయినా అమరావతి రాజధాని విషయంలో ఎలాంటి చింత లేదన్నారు. రాజధాని వికేంద్రీకరణ మాత్రమే జరిగిందని, అమరావతి రాజధాని యథా ప్రకారం కొనసాగుతోందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అప్పట్లో చంద్రబాబు కేంద్రం కేటాయించిన నిధులను స్పెషల్ ప్యాకేజీ గా మార్చుకుని నిర్మాణపనులను కుంటుపరిచారని విమర్శించారు. నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించి పోలవరం ప్రాజెక్టును ఏ టి ఎం కింద మార్చుకుని అక్రమాలకు తెగించారని దుయ్యబట్టారు. 2020 అంచనాలు పెరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి తగిన వ్యయ అంచనాలతో ఒక నివేదికను అందజేశారని తెలిపారు. ప్రజలకు జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు.

# పాల ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటు



వేటపాలెం (ప్రజాపాలన) : పాల ఉత్పత్తి దారుల సంఘాలతో పలు ప్రయోజనాలు చేకూరతాయని వ్యవసాయాధికారి ఐ.కాశి విశ్వనాథ్ అన్నారు. సోమవారం ఆయన రైతు భరోసా కేంద్రం నందు పాల ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటువలన కలిగే ప్రయోజనాలను వివరించి అవగాహన కల్పించారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలో డి ఆర్ డి ఏ, డబ్ల్యు ఇవి ద్వారా పాల ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సచివాలయాలలో గల విడిపి ద్వార మహిళా సంఘాలకు 15 రోజుల కొక సారి డబ్బు బ్యాంకు ఖాతాకు జమచేయడం జరుగుతుందని తెలిపారు. రైతుభరోసా కేంద్రానికి అను సంధానంగా ఉన్న పశు సంవర్ధక సహాయకులు మహిళా పాల రైతులకు , పశుపోషకులకు కావలసిన దానా, పాల ఉత్పత్తి పెంపుదలకు కావలసిన గడ్డి , దానాలను అందచేసేందుకు రైతుకు సూచనలివ్వడం జరుగుతుందని తెలిపారు.


రైతు భరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతు భరోసా కేంద్రం నందు పాలసేకరణ జరిపి పాలను అముల్ డైరీ వారికి అంద చేసి మెరుగైనకో అపరేటీవ్ సిస్టం ద్వారా రైతుకు మెరుగైన పాల ధర ఇవ్వటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డి. భాగ్యరాజ్, గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత . వి ఏ హెచ్ ఏ శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థల ఆక్రమణకు విఫలయత్నం

# అడ్డుకున్న అధికారులు

పొన్నూరు (ప్రజాపాలన) : పొన్నూరు పట్టణంలోని భావన్నారాయన స్వామి గుడి ముందు వైపున మున్సిపాలిటీ కి చెందిన కోట్లది రూపాయల విలువ చేసే భూమిని కబ్జా చేసేందుకు పట్టణానికి చెందిన ఒక పెద్ద మనిషి కబ్జా చేసేందుకు విఫలయత్నం చేసాడు. మార్కెట్ రోడ్డు కు అనుసంధానం గా ఉన్న మున్సిపల్ పోరంబోకు రోడ్డు ఇది. ప్రస్తుతం నిరుపయోగంగా పడివున్న ఈ స్థలంపై అక్కడే తూర్పు వైపున స్థిరనివాసం వుంటున్న ఒక పెద్ద మనిషి కన్ను వేసాడు. ఈ నేపథ్యంలో రాత్రికి రాత్రే ఆ స్థలంలో సిమెంటు పిల్లర్లను అక్రమంగా నిర్మించాడు. పందులు పొర్లుతూ అపరి శుభ్రంగా వుండే ఆ స్థలంలో అధికారులు అనుమతి లేకుండా గ్రావెల్ తో రోడ్డునిర్మించారు. బహుశా కబ్జా ద్వారా షెడ్డు నిర్మించి ఆ షెడ్డులో కారు పార్కింగ్ కోసమే ఇదంతా చేసి ఉండొచ్చని పలువురు భావిస్తున్నారు.





ఈ విషయాన్ని కొంతమంది సోమవారం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే స్పందించిన కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు ప్రోకలైనర్ తో వచ్చి అక్రమ కట్టడాన్ని తొలగించడంతో పాటు ఆక్రమణను అడ్డుకున్నారు.

## 17 వేల పనిదినాలకు తగ్గకుండా పనులు గుర్తించాలి



వేటపాలెం (ప్రజాపాలన) : గ్రామ పంచాయితీ పరిదిలోని ఉపాది హామీ కూలీలకు 17వేల పనిదినాలకు తగ్గకుండా పనులు గుర్తించాలని ఎంపిడివో కె. నేతాజి అన్నారు. సోమవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కూరగాయలు పండించే వారిని గుర్తించాలని, వాలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎపి ఓ సుధారాణి, పంచాయితీ కార్యదర్శి బాలిగ సురేంద్ర బాబు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఉపాది హామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కి స్ప్రేయర్లు బహుకరణ




పొన్నూరు (ప్రజాపాలన) : పొన్నూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు మున్సిపాలిటీ కి మనం-మన పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా రూ. 1.5 లక్షలు విలువ కలిగిన 17 పవర్ స్ప్రేయర్లు బహూకరించారు. వీటిని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య ఆయా వార్డుల పారిశుధ్య నిర్వాహకులకు పంపిణీ చేశారు. పవర్ స్ప్రేయర్లు బహుకరించిన ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు కారుమూరి ప్రకాష్ తదితరుల ను ఎమ్మెల్యే కిలారి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, తహశీల్దార్ డి.పద్మనాభుడు, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీపతి, మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రేడిటేషన్ కార్డుల కాలపరిమితి మూడు నెలలు పొడిగింపు

కడప, నవంబర్-2 (ప్రజాపాలన) : జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాల పరిమితి సెప్టెంబర్ 30 నాటికి ముగియడంతో ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల పాటు 01.10.2020 నుండి 31.12.2020 వరకు లేదా కొత్త కార్డులు జారీ చేయడం గానీ ఏది ముంది జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసిందని ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ టి.విజయ్ కుమార్ రెడ్డి జారీ చేసిన ఉత్తర్వులు నేడు జిల్లాకు అందాయని సమాచార పౌర సంబంధాల శాఖ, ఏడి పి.వేణుగోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సెప్టెంబర్ 30 నాటికి అక్రెడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే 01.10.2020 నుండి 31.12.2020 వరకు ఈ పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని కమీషనరు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నట్లు తెలిపారు. యాజమాన్యం వారి సంస్థలలో ప్రస్తుతం అక్రెడిటేషన్ కార్డులు కలిగి ఉండి పనిచేయుచున్న పాత్రికేయుల జాబితాను సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా కార్యాలయంలో అందజేయవలసినదిగా వారు కోరారు.

# ఎంపిజె ఆధ్వర్యంలో కరోనాపై అవగాహన




పిడుగురాళ్ల, నవంబరు 2 (ప్రజాపాలన) : మండలంలోని బ్రాహ్మణపల్లి, కామేపల్లి గ్రామాలలో సోమవారం మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ గుంటూరు జిల్లా వారి ఆధ్వర్యంలో కరోనాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముస్తఫా తెలిపారు. రాష్ట్రంలో రెండవ దశ కరోనా ఉధృతి ప్రారంభమైందని, ప్రజలను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ తెలిపారు. దీనికోసం స్వచ్ఛంద సేవా సంస్థలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు ఎంపిజె ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. పండగల వేళ, వచ్చే చలికాలంలో కరోనా రెండవ దశలో ప్రజలను ఇబ్బందికి గురిచేసే అవకాశం వుందన్నారు. కావున ప్రతిఒక్కరు సామాజిక దూరం పాటిస్తూ మాస్క్ లేనిదే బయట తిరగరాదని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎంపిజె కన్వీనర్ రసూల్, బ్రాహ్మణపల్లి కన్వీనర్ బ్యాటరీ వలి, డాక్టర్ జిలాని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేటపాలెం బిబిహెచ్ జూనియర్ కాలేజీలో కారోన టెస్టులు



వేటపాలెం (ప్రజాపాలన) : స్థానిక బండ్ల అదెమ్మ మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కోవిడ్ 19 సంబంధించి రాపిడ్ టెస్టులు 24మందికి నిర్వహించగా 2 పాజిటీవ్ ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా నవంబర్ 2 నుంచి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభిస్తున్న సందర్భంగా మండలంలో త్వరిత గతిన పాఠశాల విద్యార్థులకు కోవిడ్ టెస్టులు నిర్వహించాలని ఉన్న ఆదేశాల కారణంగా ఈరోజు వేటపాలెం బి బి ఎహ్ జూనియర్ కాలేజీ నందు విద్యార్థులకు ఉపాధ్యాయులకు సుమారు 147 వి ఆర్ డి అల్ టెస్టులు నిర్వహించామని ఎహ్ ఈ ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎహ్ ఈ ఓ గురవమ్మ, ఎహ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, పి ఎహ్ ఎన్ మీరీ భూషణ్ తదితర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధికి నాంది పలుకుతాం ! : గురజాల ఎమ్మెల్యే 'కాసు'



పిడుగురాళ్ల, నవంబరు 2 (ప్రజాపాలన) : పిడుగురాళ్ల పట్టణంలో వర్షాల వల్ల రోడ్లు పాడైపోయి సర్వసాదారణంగా వున్నప్పటికీ వాటి మరమ్మతులు, రోడ్లు వెడల్పు చెయ్యడం లాంటి మౌలిక వసతుల కల్పనతోనే అభివృద్ధి చేయడం జరుగుతుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే 'కాసు' మాట్లాడుతూ గురజాల నుండి దాచేపల్లి రోడ్డు ఇప్పటికి 5 మీటర్ల నుండి 10 మీటర్ల వెడల్పు చేస్తూ పనులు కూడా జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా అద్దంకి-నార్కెట్‌పల్లి హైవేరోడ్డు పరిధిలోని గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ల పట్టణ పరిధిలోని కొండమోడు చెక్‌పోస్టు నుండి రోడ్ల పునర్నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, లేనియెడల ఉద్యమం చేపట్టి టోల్‌గేట్ ఆపివేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు వచ్చే దసరా నాటికి ఎలా పూర్తిచేయాలో నివేదిక ఇవ్వాలని ఎంపి కృష్ణదేవరాయలు, తాను, ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తి, అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను కోరినట్లు ఆయన తెలిపారు. వారికి కావలసిన అనుమతులను, రాయితీలను ప్రభుత్వం నుండి అన్నివిధాల సహకరిస్తామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం అయిన మాచవరం మండలానికి చేరువలో బ్రాహ్మణపల్లి దగ్గర మెడికల్ కళాశాల నిర్మించబోతున్నామని, తద్వారా మాచవరం మండలం కూడా అభివృద్ధి చెందబోతుందన్నారు. బ్రాహ్మణపల్లి నుండి వెల్లంపల్లి వరకు 3 నుండి 5 మీటర్ల వెడల్పు రోడ్లు మాత్రమే వున్నాయని, ఇకనుండి 7 నుండి 10 మీటర్ల వెడల్పు రోడ్లు నిర్మించడానికి దాదాపు 30 కోట్ల రూపాయలతో టెండర్లు పిలవబోతున్నామన్నారు. అదేవిధంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా సిద్ధం చేశామని, ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్లి మంజూరు చేయించి తద్వారా చిట్టచివరి భూములకు కూడా నీరు ఇవ్వగలుగుతామన్నారు. ఇకపోతే పిడుగురాళ్ల పట్టణంలో కూడా ట్రాఫిక్ సమస్యను ఇప్పటికే పోలీసులకు చెప్పి రోడ్లు కిరువైపుల ఫుట్‌పాత్‌పై బైక్‌లు పార్క్ చేసుకునే విధంగా ఆంక్షలు పెట్టి నిర్మూలించగలుగుతున్నామని, బైపాస్ పూర్తయిన వెంటనే వాక్ వే కూడా నిర్మించి వన్‌వేలు చేసుకొని పట్టణంలో ట్రాఫిక్ నుండి విముక్తి పొందుతామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఎండి చాంద్‌బి గఫార్, మండల పార్టీ అధ్యక్షులు చల్లా పిచ్చిరెడ్డి, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్మికుల కత్తిపోట్ల సంఘటన ముద్దాయిలను అరెస్టు చేయకపోవడం దుర్మార్గం

### గురజాల మాజీ ఎమ్మెల్యే 'యరపతినేని'



పిడుగురాళ్ల, నవంబరు 2 (ప్రజాపాలన) : దాచేపల్లి మండలంలోని నారాయణపురం వడ్డెర కార్మికులపై జరిగిన కత్తిపోట్ల సంఘటనలో ఇంతవరకు ముద్దాయిలను అరెస్టు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని, ఇది నిందితులను కాపాడాలనే వైసిపి నాయకుల కుటిలప్రయత్నానికి నిదర్శనమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కత్తిపోట్ల సంఘటనలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అనుచరుడైన బయ్యన్నతో పాటు, ఆయన అనుచరులు దాచేపల్లి మండల వైసిపి కన్వీనర్ జాకీర్ హుస్సేన్ కుమారులు ఈ సంఘటనలో పాల్గొనడం జరిగిందన్నారు. వీరిలో ముద్దాయిలుగా 14 మంది వున్నా, పూర్తిస్థాయిలో ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన నీలకంతబాబు కుటుంబానికి, గాయపడిన నలుగురి కుటుంబాలకు ఇంతవరకు ఎటువంటి సహాయం కూడా చేయలేదన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. వడ్డెర కార్మికుల దగ్గర నుండి వసూలు చేసిన 25 కోట్ల రూపాయలలో బాధిత కుటుంబాలకు తలా 50 లక్షలు చొప్పున చెల్లించాలన్నారు. అదేవిధంగా వాళ్లు పనిచేసుకొని బ్రతికే పరిస్థితి లేనందున వారికి జీవనోపాధి కల్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై వుందన్నారు. వడ్డెర కార్మికులు 25 సంవత్సరాలుగా టిడిపి ప్రభుత్వ హయాం నుండి వాళ్ల వృత్తి చేసుకుంటూ జీవనోపాధి చేసుకుంటున్నారన్నారు. ముద్దాయిలను అరెస్టు కాకుండా మీరు కాపాడుతున్నారంటే జరిగిన సంఘటనలో మీ మద్దతు వుందని చెప్పి ప్రజలు భావిస్తున్నారన్నారు. వెంటనే ముద్దాయిలు మొత్తాన్ని అరెస్టు చేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చెయ్యాలని, పార్టీలతో సంబంధం లేకుండా వడ్డెర కార్మికులందరికీ పని కల్పించాలన్నారు. అదేవిధంగా ఏడాది 3 నెలల క్రితం భట్రుపాలెంలో జరిగిన రాజానాయక్ హత్య కేసులో ఇంతవరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని, మూడు నెలల క్రితం అంబాపురంలో జరిగిన దళిత యువకుడు విక్రమ్ హత్యకేసులో ఇంతవరకు పూర్తిస్థాయిలో ముద్దాయిలను అరెస్టు చేయలేదన్నారు. ఒక ఎస్టీని, ఎస్సీని, బిసిని చంపడం చూస్తావుంటే వైసిపి ప్రభుత్వం, నాయకులు ఈ కులాలపై ఎంత విషం చిమ్ముతున్నారో అర్థం చేసుకోవాల్సి వుందన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయకపోతే న్యాయపరంగా పోరాడతామని, దానికి అధికారులు బాధ్యత వహించాల్సి వుంటుందన్నారు. బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పారీట పూర్తిగా అండగా వుంటుందని, టిడిపి అధికారంలోకి రాగానే బాధిత కుటుంబాలందరికీ జీవనోపాది కోసం తలా ఒక ఎకరం పొలం కూడా ఇవ్వడం జరుగుతుతుందన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో ఎటువంటి అభివృద్ధి లేకుండా కేవలం అరాచకాలను సృష్టిస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని అందరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా వుందని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# రిమ్స్ కోవిడ్ మెడికల్ ఆఫీసర్లకు జీతాలు మంజూరు చేయించాలి

### ఉప ముఖ్యమంత్రి వర్యులకు వినతి పత్రం సమర్పించిన.. రిమ్స్ కోవిడ్ మెడికల్ ఆఫీసర్లు



కడప నవంబర్ 2 (ప్రజాపాలన) :- కడప రిమ్స్ నందు కాంట్రాక్ట్ బేసిక్ కింద పనిచేస్తున్న కోవిడ్ మెడికల్ ఆఫీసర్ లకు జీతాలు మంజూరు చేయించాలని సోమవారం ఉప ముఖ్యమంత్రి వర్యుల కార్యాలయము నందు ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్ బి. అంజాద్ భాష గారికి కోవిడ్ రిమ్స్ మెడికల్ ఆఫీసర్లు వినతిపత్రం సమర్పించారు. కడప రిమ్స్ నందు కాంట్రాక్ట్ బేసిక్ కింద 40 మంది కోవిడ్ మెడికల్ ఆఫీసర్లు పనిచేస్తున్నారన్నారు. వీరిని 6 నెలల వరకు కాంట్రాక్టు బేసిక్ కింద రిమ్స్ లో పని చేయుటకు రిక్రూట్ చేసుకోవడం జరిగిందన్నారు.

కానీ ఇప్పటికి మూడు నెలలు పూర్తయినప్పటికీ మాకు జీతాలు ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి వర్యులకు వారు వినతి పత్రం సమర్పించారు. దీంతో ఉప ముఖ్యమంత్రి వర్యులు స్పందించి మీ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి జీతాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు.

# కేసుల కోసం రాష్ట్ర భవిష్యత్తునే తాకట్టు పెట్టారు: చినరాజప్ప



అమరావతి (ప్రజాపాలన) : పోలవరం ప్రాజెక్టు అంశంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మాజీ మంత్రి, టీడీపీ నేత నిమ్మకాలయ చినరాజప్ప తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 22 మంది ఎంపీలు ఉన్నా పోలవరానికి నిధులు తేలేకపోతున్నారని విమర్శించారు. కేసుల కోసం రాష్ట్ర భవిష్యత్తునే తాకట్టు పెట్టారని నిప్పులు చెరిగారు. మంత్రి కన్నబాబుకు చంద్రబాబు ను విమర్శించే స్థాయి లేదన్నారు. వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇంకా ఇవ్వలేదని చినరాజప్ప ఆరోపించారు. సోమవారం నాడు ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఆయన.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికే అప్పగించాలని కేంద్రానికి నీతి ఆయోగ్ సూచించిందన్నారు. విద్యుత్ ఖర్చు మాత్రమే భరిస్తామని రాష్ట్రం చెప్పిందని ఆయన గుర్తు చేశారు.

# జీవనాడిగా ఉన్న పోలవరాన్ని నీరుగార్చారు: ఆనందబాబు



గుంటూరు (ప్రజాపాలన) : వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నేత నక్కా ఆనందబాబు ధ్వజమెత్తారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అమరావతి, పోలవరం అంశాలను నాశనం చేశారని మండిపడ్డారు. అమరావతి కోసం ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి వేధిస్తున్నారని దుయ్యబట్టారు. జీవనాడిగా ఉన్న పోలవరాన్ని నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 75శాతం ఇరిగేషన్ పనులు పూర్తిచేశామని సీఎం జగన్ ప్రభుత్వం చెప్పిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టుల్ని నాశనం చేస్తోందని నక్కా ఆనందబాబు మండిపడ్డారు. పోలవరం ప్రాజుక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా తగ్గించడంపై జగన్ సర్కార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న వైరం పుణ్యమా అని కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకోవాలని చూస్తోంది. ఇతర విషయాలలో మాదిరిగానే అధికార పార్టీ, నెపాన్ని ప్రతిపక్ష పార్టీపై నెట్టి చేతులు దులుపుకోవాలనుకుంటోంది.

# మీ నిర్లక్ష్య ధోరణికి ఇంకా ఎంతమంది బలి కావాలి?: లోకేశ్



అమరావతి (ప్రజాపాలన) : రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. మృగాళ్ల రెచ్చిపోయి చిన్నారులను చిదిమేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. ఎన్సీఆర్బీ గణాంకాల ప్రకారం ఏపీలో రోజుకి 3 అత్యాచార ఘటనలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మృగాళ్ల రెచ్చిపోయి చిన్నారులను చిదిమేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో బాలికను మృగాడు బలి తీసుకున్న ఘటనలో.. బాధిత కుటుంబానికి న్యాయం జరగకముందే చిత్తూరులో ఆరేళ్ల బాలికపై లైంగిక దాడికి తెగబడ్డారని ఆక్షేపించారు. గాలి మాటలు చెప్పడం తగ్గించి..సీఎం జగన్ మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేని చట్టాల పేర్లు చెబుతూ.. ఎంత కాలం మహిళల్ని మోసం చేస్తారని ప్రశ్నించారు. పబ్లిసిటీ పిచ్చి తప్పా మహిళల రక్షణ మీకు పట్టదా అంటూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్య ధోరణికి ఇంకెంతమంది బలైపోవాలని లోకేశ్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# కొవిడ్ నిబంధనల మధ్య తెరుచుకున్న విద్యాసంస్థలు






అమరావతి (ప్రజాపాలన) : రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు ఇవాళ్టి నుంచి తెరుచుకున్నాయి. కరోనా కారణంగా మార్చి మాసంలో మూతపడ్డ విద్యాసంస్థలు 7 నెలల విరామం తరువాత తిరిగి ప్రారంభమయ్యాయి. ఏయే తరగతుల విద్యార్థులు ఎప్పటినుంచి హాజరు కావాలనేది స్పష్టం చేస్తూ సమగ్ర మార్గదర్శకాలతో ప్రభుత్వం షెడ్యూళ్లను విడుదల చేసింది. తెరుచుకున్న పాఠశాలలురాష్ట్రంలో విద్యాసంస్థలు తెరుచుకున్నాయి. కరోనా కారణంగా దాదాపు ఏడు నెలలుగా మూతపడిన పాఠశాలలు, కళాశాలలు పకడ్బందీ మార్గదర్శకాల మధ్య పునఃప్రారంభించారు. ఇవాళ కేవలం 9, 10వ తరగతి విద్యార్థులకు మాత్రమే బోధన ప్రారంభమైంది. 6, 7, 8 వ తరగతుల వారికి నవంబర్ 23 నుంచి... ఒకటి నుంచి ఐదవ తరగతుల వారికి డిసెంబర్ 14 నుంచి పాఠాలు మొదలు కానున్నాయి. తొలి రోజు అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల హాజరు చాలా తక్కువగా ఉంది.

### మార్గదర్శకాల మధ్యే...

విద్యా సంస్థల పునఃప్రారంభం నేపథ్యంలో తరగతి గదులన్నీ శానిటైజేషన్ చేశారు. థర్మల్ స్క్రీనింగ్ తరువాతే విద్యార్థులను అనుమతిస్తున్నారు. తరగతి గదిలో 16 మంది కంటే ఎక్కువ ఉండకుండా.. బెంచికి ఒకరే కూర్చునేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రోజువిడిచి రోజు మాత్రమే స్కూళ్లు నడుస్తాయి. schools-reopen-in-andhra-pradesh థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలుఅంతంత మాత్రమే..భయం లేకుండా పిల్లలను పంపాలని ప్రభుత్వం భరోసా ఇచ్చినా...తల్లిదండ్రుల నుంచి అంతగా స్పందన రాలేదు. చాలా చోట్ల పిల్లలను పంపించేందుకు వెనకడుగు వేస్తున్నారని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. దాదాపు 40 నుంచి 50 శాతం మంది విద్యార్థులను పంపించేందుకు సముఖంగా లేరని అంటున్నారు. schools-reopen-in-andhra-pradesh శానిటైజర్ అందిస్తున్న సిబ్బందికరోనా కలకలం...నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందవరం గ్రామంలోని మోడల్ స్కూల్, జడ్పీ పాఠశాల తెరిచిన మొదటి రోజు కరోనా కలకలం రేగింది. 50 మంది విద్యార్థులు, సిబ్బందికి కరోనా పరీక్షలు నిర్వహించగా... నలుగురు పాజిటివ్ అని తేలింది. వీరిలో ఒక విద్యార్థితో పాటు, ముగ్గురు వంట సిబ్బంది ఉన్నారు. ఒక్కసారిగా భయాందోళనకు గురైన విద్యార్థులు, ఉపాధ్యాయులు తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. 180 రోజుల పాటు తరగతులు... ప్రస్తుత విద్యా సంవత్సరంలో 180 రోజులపాటు తరగతులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇవాళ్టి నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకున్న పనిదినాల్లో 144 రోజులు క్లాసుల్లోనే బోధిస్తారు. మిగిలిన ఆదివారాలు, సెలవు దినాల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు ఇళ్ల వద్దే చదువుకుంటారు.

స్వగ్రామాలకు వచ్చిన వలస కార్మికుల పిల్లలకు ఇబ్బంది కలగకుండా తక్షణ ప్రవేశాలు కల్పించాలని యంత్రాంగాన్ని ఆదేశించింది. పిల్లలు, పాఠశాల సిబ్బంది ఆరోగ్యం, పరిశుభ్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పాఠశాలలు తెరుస్తున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం నిర్దేశిత ప్రామాణిక విధానాలను (ఎస్ఓపీ) ప్రకటించింది.

### నిర్దేశిత ప్రామాణిక విధానాలు...

నవంబరు నెలాఖరు వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1.30 వరకు తరగతులు నిర్వహించాలి. నవంబరులో ఎదురయ్యే పరిస్థితులను పరిశీలించి డిసెంబరులో నిర్ణయాలు తీసుకుంటారు. ఒక్కో తరగతి గదిలో 16 మందికి మించి విద్యార్థులు ఉండకూడదు. వారంతా ఆరడుగుల దూరం పాటించాలి. విద్యార్థుల సంఖ్య 750కి మించితే 3విభాగాలుగా చేసి 3 రోజులకోసారి హాజరయ్యేలా చూడాలి. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఎడం పాటిస్తూ తరగతులు నిర్వహించేందుకు ప్రశాంతంగా ఉండే ఇతర స్థలాలను తాత్కాలికంగా వినియోగించుకోవచ్చు. ఉపాధ్యాయులు ప్రతి రోజూ హాజరుకావాలి. అన్ని పాఠశాలల యాజమాన్యాలు వార్షిక క్యాలెండర్‌ను అనుసరిస్తూ తరగతులను నిర్వహించాలి. హాజరైనవారికి మధ్యాహ్న భోజనం అందించాలి. 3 నుంచి 5వ తరగతి విద్యార్థులు కూడా దగ్గరలోని పాఠశాలల్లో రోజువారీ హాజరుకావొచ్చు. అక్కడ వారికి మధ్యాహ్నభోజనం పెట్టాలి. 9 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఈనెల 2 నుంచి వసతిగృహాల్లోకి ప్రవేశం కల్పిస్తారు. ఒకవేళ సంబంధిత సంస్థలు సన్నద్ధంగా లేనట్లయితే 23లోపు ఎప్పుడైనా తెరచుకోవచ్చు. ఈలోగా విద్యార్థులను దగ్గర్లోని పాఠశాలలకు హాజరయ్యేలా చూడటంతోపాటు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలి.

# తమ సమస్యలపై మంత్రి కన్నబాబు వినతి పత్రం

### జయహో రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాసు ఏలేటి



కాకినాడ రూరల్ (ప్రజాపాలన) : సోమవారం కాకినాడ రూరల్ మండలం మంత్రి కన్నబాబు నివాసంలో జయహో రథసారథి డ్రైవర్స్ అండ్ క్లాస్ అధ్యక్షుడిగా మొదటిసారి వాసు ఏలేటి మంత్రి కన్నబాబు ను కలిసి తమ సమస్యలను తెలియజేశారుఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వచ్చిన డ్రైవర్ క్లీనర్ మంత్రి కలిసి కరోనా వైరస్ వారియర్స్ గా మా డ్రైవర్ క్లీనర్ ప్రభుత్వానికి వారధిగా పని చేశారని అందర్నీ గుర్తించినట్లు గానే మమ్మల్ని గుర్తించాలని వాసు అన్నారు వెంటనే మంత్రి కురసాల కన్నబాబు స్పందించి ఇది వెంటనే మంత్రి పేర్ని నానికి తెలియ పరిస్థితులని వెంటనే మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు అన్నారు.

# కరోనాతో మృతిచెందిన ఆర్టీసీ ఉద్యోగులకు చెక్కుల పంపిణీ


### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్ బి.అంజాద్ భాష....



కడప నవంబర్ 2 (ప్రజాపాలన) : కరోనాతో మృతి చెందిన ఆర్టీసీ ఉద్యోగులకు సోమవారం ఉప ముఖ్యమంత్రి వర్యుల కార్యాలయంనందు ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్ బి. అంజాద్ భాష బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ గత మే మాసంలో కడప డిపోకు చెందిన ఎస్. రవణమ్మ ఆర్టీసీ కండక్టర్ కు కరోనా సోకి మృతి చెందడం జరిగిందన్నారు.

కడప ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ కు సంబంధించిన బి. సాధిక్ అలీ, బ్లాక్ స్మిత్ గా పని చేస్తూ కరోనాతో మృతి చెందడం జరిగిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు అందరూ ఒకరోజు వేతనాన్ని విరాళంగా ఇచ్చి కరోనా తో మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. దీంతో నేడు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున మృతుల కుటుంబ సభ్యులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి ఈడి ఆదం సాహెబ్, ఆర్ ఎం జితేంద్ర నాథ్ రెడ్డి, సి ఎం ఈ భాస్కర్, డిఎం నిరంజన్, ఆర్టీసీ అసోసియేషన్ నాయకులు యస్. బాబా ఫక్రుద్దీన్, బాలవెంకటేశ, రెడ్డి భాష, తదితరులు పాల్గొన్నారు.

# నా ఆత్మీయ నేస్తం.. ఎర్రన్నాయుడు: చంద్రబాబు



అమరావతి (ప్రజాపాలన) : దివంగత నేత ఎర్రన్నాయుడుకి ట్విట్టర్ వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్షరాంజలి ఘటించారు. "ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డడిగా, ఉన్నత విలువలకు ప్రతిరూపంగా, రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జాతీయ రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేసిన తెలుగుతేజం, నా ఆత్మీయ నేస్తం స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడుగారి వర్ధంతి సందర్భంగా ఆ ప్రజానేత స్మృతికి నివాళులర్పిస్తున్నాను" అంటూ ట్వీట్ చేశారు.

# ధాన్యం కొనుగోలు అక్రమాలపై ఏసీబీకి టీడీపీ ఫిర్యాదు



అమరావతి (ప్రజాపాలన) : నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరిగాయని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు అక్రమాలపై విచారణ జరిపించాలంటూ ఏసీబీ డైరెక్టర్‌ను కలిసి టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, అశోక్ బాబు, గొట్టిపాటి రామకృష్ణ ఫిర్యాదు చేశారు. అవకతవకలపై వివరాలను ఏసీబీ డైరెక్టర్‌కు టీడీపీ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడారు. కనీస మద్దతు ధర ప్రకటించిన తర్వాత ప్రభుత్వం అదే ధరకు కొనాలి. కానీ ధాన్యం సేకరణ కేంద్రాల్లో కొందరు దళారులు బినామీల పేరుతో కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రూ. 700 కోట్లకు పైగా దళారులు జేబుల్లో వేసుకున్నారని వివరించారు.

### రైతు దగా ప్రభుత్వం: బుద్దా

రైతు భరోసా ప్రభుత్వం కాదు.. రైతు దగా ప్రభుత్వమని టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలపై వైసీపీ ఎమ్మెల్యేల పాత్ర ఉందని ఆరోపించారు. దళారులకు వైసీపీ నేతలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. దళారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.



# అంతా నిన్నే ఫాలో అవుతున్నారు.. రాహుల్ తో నోయల్




అనారోగ్య కారణంతో బిగ్ బాస్ హౌస్ నుండి బయటకు వచ్చిన సింగర్.. యాక్టర్ నోయల్ మళ్లీ హౌస్ లోకి వెళ్లడం లేదు అంటూ మొన్నటి ఎపిసోడ్ లో నాగార్జున ప్రకటించాడు. నోయల్ అనారోగ్య కారణాలతో ఎలిమినేట్ అయ్యాడు. హౌస్ లోంచి వెళ్లిన అందరు కూడా బిగ్ బాస్ బజ్ అంటూ గత సీజన్ విన్నర్ అయిన రాహుల్ సిప్లిగంజ్ కు ఇంటర్వ్యూ ఇచ్చి వెళ్తూ ఉంటారు. నోయల్ ఎలిమినేషన్ తర్వాత రాహుల్ తో ముచ్చటించాడు. వీరిద్దరు మొదటి నుండి మంచి స్నేహితులు. గత సీజన్ సమయంలో రాహుల్ కు నోయల్ మంచి సపోర్ట్ అందించాడు. ముఖ్యంగా సోషల్ మీడియాలో రాహుల్ కు మద్దతుగా ప్రచారం చేశాడు. ఈ సారి నోయల్ కు మద్దతుగా రాహుల్ ప్రచారం చేశాడు. వీరిద్దరి మద్య ముచ్చట్లు ఎలా ఉంటాయా అంటూ ఆసక్తిగా ఎదురు చూశారు. అనుకున్నట్లుగానే ఇద్దరి మద్య సంభాషణలు సరదాగా సాగాయి. ముఖ్యంగా ఇంట్లోని రిలేషన్ షిప్ గురించి నోయల్ ఫన్నీగా మాట్లాడాడు. ఇంట్లో అంతా నిన్ను ఆదర్శంగా తీసుకుని గ్రూప్ లుగా విడిపోయారు. అలాగే నీలా ఒక ట్రాక్ ను నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారు అంటూ వ్యాఖ్యలు చేశాడు. ఇంట్లో చాలా రిలేషన్ షిప్ లు నడుస్తున్నాయి అంటూ నోయల్ వ్యాఖ్యలు చేయగా ఎవరు ఎవరు అంటూ నొక్కి మరీ ప్రశ్నించాడు. అప్పుడు నవ్వుతూ నోయల్ ఆ ప్రశ్నను దాటవేశాడు. ఆయన చెప్పకున్నా ఇంట్లో ఉన్న రిలేషన్స్ పులిహోర కార్యక్రమాలు మనకు అర్థం అవుతూనే ఉన్నాయి. అయితే ఈ పులిహోర ఎపిసోడ్ అన్ని సార్లు వర్కౌట్ అవ్వదు అనేది ఇప్పటిక అర్థం అయ్యింది వారికి.

# క్రిస్మస్ సంక్రాంతి వచ్చేస్తున్నాయ్.. థియేటర్లు తెరుస్తారా?




మహమ్మారీ విలయం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనే లేదు. అన్ని పరిశ్రమల్లానే సినీపరిశ్రమపైనా తీవ్ర ప్రభావం చూపించింది కరోనా. దాదాపు ఏడు నెలల విరామం తరువాత షూటింగులు తిరిగి ప్రారంభమయ్యాయి. 50 శాతం ఆక్యుపెన్సీతో థియేటర్లను తిరిగి తెరవడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. చాలామంది నిర్మాతలు జనవరి నాటికి సాధారణ స్థితికి వచ్చేస్తుందని ప్రేక్షకులు సినిమాలు చూడటానికి తిరిగి థియేటర్లకు వస్తారని నమ్మకంగా ఉన్నారు. రాష్ట్రంలోని థియేటర్లను తిరిగి తెరవడానికి తెలంగాణ ప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వలేదు. తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ లో థియేటర్లు తిరిగి తెరవవచ్చని చర్చలు జరుగుతున్నాయి. డిసెంబరులో థియేటర్లు తిరిగి తెరుచుకుంటాయా లేదా..? సంక్రాంతికి విడుదల చేస్తే బాక్సాఫీస్ కలెక్షన్లు దక్కుతాయా లేదా? అంటూ చాలా మంది చిత్రనిర్మాతలు ఇప్పుడు తర్జనభర్జన పడుతున్నారు. 50శాతం ఆక్యుపెన్సీ జనవరిలో అమలు చేయడాన్ని కొనసాగిస్తే అది ఆదాయానికి భారీగా కట్ పెట్టేస్తుంది. ప్రస్తుతానికి క్రేజీ హీరోల సినిమాల్ని సంక్రాంతి బరిలో దించాలని ప్లాన్ చేస్తున్నారు. వకీల్ సాబ్ - క్రాక్ - రెడ్ వంటి సినిమాలు ప్రస్తుతం రేసులో ఉన్నాయి. జనవరిలో 50 శాతం ఆక్యుపెన్సీతో... చిత్రనిర్మాతలు తమ సినిమాలను విడుదల చేయడంపై పునరాలోచన చేస్తారు. ప్రస్తుతానికి సన్నివేశం ఏమిటి అన్నదానిపై స్పష్టత లేదు. తెలుగు సినీ ప్రముఖులు త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలుసుకుని థియేటర్లను తిరిగి ప్రారంభించడంపై చర్చించనున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఓకే అనగానే థియేటర్లను ఓపెన్ చేయనున్నారని తెలుస్తోంది.

# సంక్రాంతి బరిలో నిలవనున్న పవర్ స్టార్..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "వకీల్ సాబ్". వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని బోనీ కపూర్ సమర్పణలో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఇది హిందీ సూపర్ హిట్ 'పింక్' మూవీకి రీమేక్ గా తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మరియు మోషన్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకున్నాయి. కరోనా మహమ్మారి విజృంభణ లేకపోయుంటే వేసవిలోనే ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేవారు. ఇప్పటికే మెజారిటీ భాగం షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రాన్ని సంక్రాంతి బరిలో నిలుపుతారని అందరూ అనుకున్నారు. కాకపోతే పవన్ కళ్యాణ్ ఇప్పట్లో సినిమా షూటింగ్ లో పాల్గొనే అవకాశం లేదని వార్తలు రావడంతో వకీల్ సాబ్ సంక్రాంతికి రావడం కష్టమే అని ఫిక్స్ అయ్యారు. అయితే 'వకీల్ సాబ్' షూటింగ్ ఇటీవలే తిరిగి ప్రారంభమైంది. అంతేకాకుండా నిన్న పవన్ కళ్యాణ్ కూడా సెట్స్ లో అడుగుపెట్టేసాడు. దీంతో సంక్రాంతి రేసులో 'వకీల్ సాబ్' ఉందని అర్థం అవుతోంది. 'వకీల్ సాబ్' లో పవన్ తనకు సంబంధించిన షూటింగ్ కేవలం పది రోజుల్లో పూర్తి చేస్తారని తెలుస్తోంది. మిగతా షూటింగ్ కూడా డిసెంబర్ మూడో వారానికి పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ప్లాన్ చేసుకుందని సమాచారం. దీనిని బట్టి చూస్తే 'వకీల్ సాబ్' సంక్రాంతికి విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. ఇదే కనుక నిజమైతే ఈ సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద పవన్ మేనియా చూడొచ్చు. ఇప్పటి వరకు నితిన్ 'రంగ్ దే'.. అఖిల్ 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'.. రవితేజ 'క్రాక్'.. రానా 'అరణ్య'.. రామ్ 'రెడ్' సినిమాలు సంక్రాంతికి రాబోతున్నట్లు ప్రకటించారు. కాగా పవన్ రీ ఎంట్రీ సినిమా 'వకీల్ సాబ్' పై అభిమానులు భారీ అంచనాలే పెట్టుకున్నారు. దీనికి తగ్గట్టే తెలుగులో ఈ సినిమాలో చాలా మార్పులు చేసారని తెలుస్తోంది.

# ఆర్.ఆర్.ఆర్' లో జలియన్ వాలా బాగ్ ఉదంతాన్ని చూపించనున్నారా..?





దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కుతున్న భారీ మల్టీస్టారర్ "ఆర్.ఆర్.ఆర్". యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోలుగా నటిస్తున్న ఈ సినిమాలో అలియా భట్ - ఒలీవియా మోరిస్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇందులో 'కొమురం భీమ్'గా తారక్.. 'అల్లూరి సీతారామరాజు'గా చరణ్ నటిస్తున్నారు. చరిత్రలో ఎప్పుడూ కలుసుకోని తెలంగాణ విప్లవవీరుడు కొమురం భీమ్ మరియు ఆంధ్ర ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు రామరాజులు కలిసి పోరాడితే ఎలా ఉంటుందనే నేపథ్యంలో సినిమా ఉంటుందని.. వారి మధ్య స్నేహాన్ని ప్రధానంగా ప్రస్తావించబోతున్నామని మేకర్స్ మొదటి నుంచీ చెప్తూనే ఉన్నారు. ఇప్పటికే విడుదలైన ఇద్దరు హీరోల ఇంట్రో వీడియోలు ఈ సినిమాపై మరింత హైప్ ని తీసుకొచ్చాయి. చరణ్ ని నిప్పుల్లో చూపించిన రాజమౌళి.. ఎన్టీఆర్ ని నీళ్లలో చూపించాడు. ఈ క్రమంలో జక్కన్న ఈ సినిమాలో 'జలియన్ వాలా భాగ్' ఉందంతాన్ని కూడా ప్రస్తావించబోతున్నాడని టాక్ నడుస్తోంది. కాగా స్వాతంత్ర్యానికి పూర్వం 1919 ఏప్రిల్ 13 వైశాఖీ పండుగ రోజున అమృత్ సర్ జలియన్ వాలాబాగ్ లో నిర్వహించిన సభలో వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు. 6.5 ఎకరాల స్థలంలో ఉన్న జలియన్ వాలాబాగ్ కు లోపలికి వెళ్లాలన్నా బయటకు రావాలన్నా ఒకటే దారి ఉండేది. సభ జరుగుతున్న సమయంలో బ్రిటీష్ బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ వారిపై కాల్పులు జరిపించడంతో 1000 నుంచి 1500 మంది వరకు చనిపోయారని చరిత్రకారులు చెబుతుంటారు. ఇప్పుడు ఈ ఊచకోత ఘటనను రాజమౌళి తన ఫిక్షనల్ స్టోరీ 'ఆర్.ఆర్.ఆర్' లో చూపించనున్నాడట.

త్వరలోనే రాజమౌళి ఈ సీక్వెన్స్ ని తనదైన శైలిలో షూట్ చేయడానికి సన్నాహకాలు చేస్తున్నారట. ఈ ఎపిసోడ్ కోసం భారీగా ఖర్చు చేయనున్నారని తెలుస్తోంది. తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో రూపొందనున్న ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. అజయ్ దేవగన్ - శ్రియా - సముద్రఖని - అలిసన్ డూడీ - రే స్టీవెన్ సన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

# అప్పుడు నా గుండె పగిలింది : పూజా హెగ్డే



టాలీవుడ్ లో ప్రస్తుతం టాప్ స్టార్ హీరోయిన్ ఎవరు అంటే ఠక్కను వినిపించే పేర్లలో ముందు వరుసలో పూజా హెగ్డే పేరు ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం స్టార్ హీరోలకు యంగ్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ప్రభాస్ తో ప్రస్తుతం ఈమె చేస్తున్న రాధేశ్యామ్ విడుదలైతే మరింత పాపులారిటీ దక్కించుకోవడం ఖాయం. కేవలం తెలుగులోనే కాకుండా బాలీవుడ్ లో కూడా ఈ అమ్మడికి మంచి క్రేజ్ ఉంది. ఆమద్య హౌస్ ఫుల్ 4 సినిమాలో నటించి ఆకట్టుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత మరికొన్ని సినిమాల్లో కూడా నటించేందుకు ఓకే చెప్పింది. అయితే కరోనా కారణంగా ఈమె హిందీ ప్రాజెక్ట్ లు ఏవీ కూడా పట్టాలెక్కలేదు. పూజా హెగ్డేకు టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ గా పేరున్నా కూడా హిందీపై ఈమెకు అమితమైన ప్రేమ ఉన్నట్లుగా ఆమె మాటలను బట్టి అర్థం అవుతుంది. తెలుగులో రెండు సినిమాలు చేసిన తర్వాత హిందీలో మొహంజదారో సినిమాలో ఈ అమ్మడు నటించింది. భారీ బడ్జెట్ తో రూపొందిన ఆ సినిమా కోసం ఈమె ఏకంగా ఏడాది పాటు కష్టపడింది. తెలుగు సినిమాలకు దాదాపు రెండేళ్ల పాటు దూరంగా ఉండటంకు ఆ సినిమానే కారణం. అంత కష్టపడ్డ ఆ సినిమా నిరాశ పర్చింది. మొహంజదారో సినిమా ఫ్లాప్ అవ్వడం జీవితంలో పెద్ద చేదు సంఘటనగా అభివర్ణించింది. ఆ సినిమా నిరాశ పర్చిన సమయంలో నా గుండె పగిలింది. ఆ సినిమా ఫ్లాప్ తో నా కెరీర్ ముగిసినట్లే అనుకున్నాను. కాని అదృష్టం కొద్ది సౌత్ నుండి ఆఫర్లు వచ్చాయి. ఆ ఆఫర్లతో మళ్లీ పుంజుకున్నాను. హిందీలో మంచి అవకాశాల కోసం వెయిట్ చేస్తున్నాను. అక్కడ ఇక్కడ సినిమాలు చేసేందుకు నేను సిద్దంగా ఉన్నట్లుగా పూజా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈమె రాధేశ్యామ్ తో పాటు మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ మరియు హిందీలో ఒక సినిమాను చేస్తోంది. మరి కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

# వర్మకు షాకిచ్చిన దిశ తండ్రి నిందితుల కుటుంబం



సంచలన దర్శకుడు రాంగోపాల్ వర్మ తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'దిశ ఎన్ కౌంటర్'. తెలంగాణలో జరిగిన 'దిశ' సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెల్సిందే..! దీని ఆధారంగానే రాంగోపాల్ వర్మ 'దిశ ఎన్ కౌంటర్' మూవీని చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్ లుక్.. ట్రైలర్ విడుదలై సంచలనంగా మారాయి. దిశ హత్యతోపాటు ఆమెపై దాడికి పాల్పడిన వారిని ఎన్ కౌంటర్ చేసిన ఘటనపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక కమిటీ విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలో రాంగోపాల్ వర్మ సినిమా నిర్మాణం చేపట్టడం సరికాదని దిశ తండ్రి తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. సినిమాను నిలిపివేసేలా కేంద్రప్రభుత్వం సెన్సార్ బోర్డును ఆదేశించాలంటూ పిటీషన్ దాఖలు చేశారు. ఇక వర్మ చిత్రాన్ని నిలిపివేయాలని దిశ నిందితుల కుటుంబ సభ్యులు సుప్రీంకోర్టు జ్యూడీషియల్ కమిషన్ ను ఆశ్రయించారు. సుప్రీం కోర్టు సూచనతో దిశ ఎన్ కౌంటర్ నిందితుల కుటంబసభ్యులు హైకోర్టులో ఫిర్యాదు చేశారు. వర్మ దిశ చిత్రంలో తమ వాళ్లను విలన్స్ గా చూపెడుతూ.. చెడుగా చూపిస్తాడని కమిటీకి ఫిర్యాదు చేశారు. తమ కుటుంబ సభ్యుల హక్కులకు భంగం కలుగుతోందని వాపోయారు. చిత్రాన్ని నిలిపివేయాలని కోరారు. కాగా దిశ తండ్రి అభ్యంతరాల నేపథ్యంతో 'దిశ' మూవీ కూడా ఆగిపోతుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఎవరినీ అంతగా లెక్కచేయకుండా తనపని తాను చేసుకుపోయే రాంగోపాల్ వర్మ 'దిశ ఎన్ కౌంటర్' మూవీని తన యూట్యూబ్లో విడుదల చేయడం ఖాయమని ఆయన అభిమానులు కామెంట్స్ చేస్తుండటం గమనార్హం. సంచలన దర్శకుడు రాంగోపాల్ వర్మ తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'దిశ ఎన్ కౌంటర్'. తెలంగాణలో జరిగిన 'దిశ' సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెల్సిందే..! దీని ఆధారంగానే రాంగోపాల్ వర్మ 'దిశ ఎన్ కౌంటర్' మూవీని చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్ లుక్.. ట్రైలర్ విడుదలై సంచలనంగా మారాయి. దిశ హత్యతోపాటు ఆమెపై దాడికి పాల్పడిన వారిని ఎన్ కౌంటర్ చేసిన ఘటనపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక కమిటీ విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలో రాంగోపాల్ వర్మ సినిమా నిర్మాణం చేపట్టడం సరికాదని దిశ తండ్రి తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. సినిమాను నిలిపివేసేలా కేంద్రప్రభుత్వం సెన్సార్ బోర్డును ఆదేశించాలంటూ పిటీషన్ దాఖలు చేశారు. ఇక వర్మ చిత్రాన్ని నిలిపివేయాలని దిశ నిందితుల కుటుంబ సభ్యులు సుప్రీంకోర్టు జ్యూడీషియల్ కమిషన్ ను ఆశ్రయించారు. సుప్రీం కోర్టు సూచనతో దిశ ఎన్ కౌంటర్ నిందితుల కుటంబసభ్యులు హైకోర్టులో ఫిర్యాదు చేశారు. వర్మ దిశ చిత్రంలో తమ వాళ్లను విలన్స్ గా చూపెడుతూ.. చెడుగా చూపిస్తాడని కమిటీకి ఫిర్యాదు చేశారు. తమ కుటుంబ సభ్యుల హక్కులకు భంగం కలుగుతోందని వాపోయారు. చిత్రాన్ని నిలిపివేయాలని కోరారు. కాగా దిశ తండ్రి అభ్యంతరాల నేపథ్యంతో 'దిశ' మూవీ కూడా ఆగిపోతుందా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. ఎవరినీ అంతగా లెక్కచేయకుండా తనపని తాను చేసుకుపోయే రాంగోపాల్ వర్మ 'దిశ ఎన్ కౌంటర్' మూవీని తన యూట్యూబ్లో విడుదల చేయడం ఖాయమని ఆయన అభిమానులు కామెంట్స్ చేస్తుండటం గమనార్హం.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com